పేద గుండెకు భరోసా

- జీజీహెచ్‌లో కార్పొరేట్ వైద్య సేవలు
- 24 గంటలు క్యాథ్‌ల్యాబ్ వైద్యసేవలు
- గత ఏడాది 2,548 ఆపరేషన్లు విజయవంతం



గుండె ఆపరేషన్ చేయించుకున్న వృద్ధుడు గాంధీ

ఈఫొటోలో కనిపిస్తున్న వ్యక్తి బాపట్ల జిల్లా బొబ్బర్లంకకు చెందిన వెనిగళ్లగాంధీ, ఇతని వయస్సు 65 సంవత్సరాలు. 2014లో గుండె పోటు రావడంతో హైదరాబాద్‌లో స్టంట్ వేశారు. ఇటీవల కాలంలో మరలా గుండె సమస్య తలెత్తడంతో వారం రోజుల క్రితం కుటుంబ సభ్యులు గుంటూరు జీజీహెచ్‌కు తీసుకొచ్చారు. గుండెజబ్బు వైద్యులు వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేసి గతంలో వేసిన స్టంట్ మూసుకుపోయినట్లు నిర్ధారించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల కాలంలో కార్డియాలజీ విభాగానికి అందించిన రూ. 2 కోట్ల ఖరీదు చేసే అత్యాధునిక వైద్య పరికరం ఆప్టికల్ కొహరెన్స్ టోమోగ్రఫీ (ఓసీటీ) ద్వారా ఈనెల 15న తిరిగి స్టంట్ అమర్చారు. సుమారు రూ. 3 లక్షల ఖరీదు చేసే గుండె ఆపరేషన్‌ను పూర్తి ఉచితంగా చేశారు. ఆపరేషన్ చేసిన 24 గంటల్లోనే ఆరోగ్యం కుదుట పడడంతో డిశ్చార్జి చేశారు.

–గుంటూరు మెడికల్

కార్పొరేట్ ఆస్పత్రులకు ఏ మాత్రం తీసిపోని విధంగా గుంటూరు ప్రభుత్వ సమగ్ర ఆస్పతి గుండె వైద్య విభాగంలో సూపర్‌స్పెషాలిటీ వైద్య సేవలను నిరుపేదలకు ఉచితంగా అందిస్తున్నారు. కార్డియాలజీ వైద్యులు పేద రోగులకు అందుబాటులో ఉండి నిరంతరం గుండె వైద్యసేవలను అందిస్తున్నారు. జీజీహెచ్ క్యాథ్‌ల్యాబ్‌లో అన్ని రకాల గుండె జబ్బులకు ఆధునిక వైద్య పద్ధతులు ఉపయోగించి ఆపరేషన్లు చేస్తూ పేదోళ్ల గుండెకు కార్డియాలజీ వైద్యులు అభయాన్ని ఇస్తున్నారు.

గుండె కీలకం

శరీరంలోని అన్ని అవయవాల్లో గుండె ప్రధానమైంది. లబ్‌డబ్ మంటూ నిరంతరం కొట్టుకుంటూ ఉండే గుప్పెడంత గుండె కొద్దిసేపు విశ్రమిస్తే ప్రాణాలు గాల్లో కలిసినట్లే. ఇంతటి ప్రాధాన్యత ఉన్న గుండె వైద్యం కూడా చాలా ఖరీదుతో కూడుకున్నదే ఎంతో ఖరీదైన గుండె ఆపరేషన్లు సైతం పూర్తి ఉచితంగా జీజీహెచ్‌లో చేస్తున్నారు.



క్యాథ్‌ల్యాబ్ మిషన్

అందిస్తున్న వైద్యసేవలు

క్యాథ్‌ల్యాబ్‌లో గుండెలో రక్తనాళాలు మూసుకుపోయి గుండె నొప్పితో బాధపడేవారికి యాంజియోగ్రామ్ పరీక్ష చేసి బైపాస్ ఆపరేషన్ చేయాలో వద్దో నిర్ణయిస్తారు. గుండె రక్త నాళాలు మూసుకున్న వారికి మూసుకున్న రక్తనాళంలో ప్లాస్టిక్ గొట్టం (యాంజీయోప్లాస్టీ) స్టెంట్ వేస్తారు. గుండె సరిగా కొట్టుకోని వారికి పేస్‌మేకర్ (తాత్కాలిక, శాశ్వత)ని అమరుస్తారు. గుండె కవాటాల సమస్యలు ఉన్నవారికి ఇక్కడ పీబీఎంవీ, పీబీవీపీ వైద్య పద్ధతిలో వైద్యం చేస్తారు. చిన్న పిల్లల్లో గుండెలో రంధ్రాలు పూడిపోకపోతే వాటిని మూసివేసే ఆపరేషన్లు (ఎఎస్‌డీ, వీఎస్‌డీ క్లోసర్) చేస్తారు. కాళ్ల ,చేతుల్లో రక్తనాళాలకి కూడా ప్లాస్టిక్ గొట్టాలు వేస్తారు.

వైద్యసేవలు పొందాలంటే......

జీజీహెచ్‌లో లభించే గుండె వైద్య సేవలు పొందాలనుకునే వారు అవుట్ పేషేంట్ విభాగంలోని 10 నెంబర్‌గదిలో సోమవారం, బుధవారం, శుక్రవారం రోజుల్లో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం రెండుగంటల వరకు వైద్య సేవలు పొందవచ్చు. అక్కడ వైద్యులు ఈసీజీ, టుడి ఎకో, ట్రెడ్‌మిల్‌టెస్ట్ లాంటి గుండెజబ్బునిర్ధారణ పరీక్షలు చేసి అవసరం ఉన్నవారికి ఇన్‌పేషెంట్ విభాగంలో అడ్మిట్ చేసుకుంటారు. హార్ట్ స్ట్రోక్ వచ్చినవారిని ఓపీకి తీసుకెళ్లకుండా నేరుగా వార్డులోకి తీసుకురావచ్చు.రాజీవ్ ఆరోగ్యశ్రీకార్డు, తెల్ల రేషన్ కార్డు ఉన్నవారికి క్యాథ్‌ల్యాబ్‌లో లక్షలాది రూపాయలు ఖరీదు చేసే గుండె వైద్య సేవలు ఉచితంగా లభిస్తాయి. కార్డు లేనివారికి సైతం సీఎంసీఓ ఆఫీసు నుంచి అనుమతి పత్రం తెచ్చుకుంటే సేవలన్నీ ఉచితమే.

గుండె జబ్బులను అశ్రద్ధ చేయకూడదు



గుండెజబ్బులను ఏ మాత్రం అశ్రద్ధ చేసినా ప్రాణాలు పోయే ప్రమాదం ఉంది. ఛాతిలో నొప్పి అనిపించిన వెంటనే గుండె వైద్యులను సంప్రదించాలి. జీజీహెచ్‌లో గుండె వైద్య సేవలన్నీ కూడా ఉచితంగా లభిస్తున్నాయి. 2022లో ఓపీ విభాగంలో 34,897 మంది వైద్య సేవలు పొందారు. గత ఏడాదిలో 2,548 గుండె ఆపరేషన్లు విజయవంతంగా చేశాం.

–డాక్టర్ నాతాని శ్రీకాంత్, గుండె జబ్బుల విభాగాధిపతి

24 గంటలు క్యాథ్‌ల్యాబ్ సేవలు



గుండె ఆపరేషన్లు చేసేందుకు ఫిలిప్స్ కంపెనీకి చెందిన అజురియన్ 7సీ అత్యాధునిక క్యాథ్‌ల్యాబ్ మిషన్‌ను ఏర్పాటు చేశాం. నీతి ఆయోగ్ ప్రాజెక్ట్‌లో భాగంగా ఏపీలో క్యాథ్‌ల్యాబ్‌ను మొట్టమొదటగా గుంటూరు జీజీహెచ్‌లో ఏర్పాటు చేశాం. గుండెపోటు వచ్చిన వారికి యాంజియోగ్రామ్ చేసి సకాలంలో వైద్యసేవలను ప్రాణాలు కాపాడుతున్నాం.

–డాక్టర్ బొర్రా విజయ్‌చైతన్య, కార్డియాలజిస్టు

చూచిన కనులదే భాగ్యము

- కనులపండువగా భ్రమరాంబ మల్లేశ్వరస్వామివారి తెప్పోత్సవం
- ప్రత్యేక పూజలు నిర్వహించిన అర్చకులు, వేదపండితులు
- తిలకించి తరించిన భక్తులు
- పూజా కార్యక్రమాలలో పాల్గొన్న ఎమ్మెల్యే కిలారి వెంకటరోశయ్య



తెప్పోత్సవం సందర్భంగా పంచహారతులు ఇస్తున్న అర్చకులు

పెదకాకాని: పెదకాకాని శివాలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళవారం స్వామివారి తెప్పోత్సవం కనుల పండువగా జరిగింది. స్థానిక శాసనసభ్యుడు కిలారి వెంకటరోశయ్య విచ్చేసి పూజా కార్యక్రమాలలో పాల్గొని, స్వామివారి పల్లకీమోశారు. శోభాయమానంగా అలంకరించిన హంస వాహనంలో భ్రమరాంబ మల్లేశ్వరస్వామివార్ల ఉత్సవమూర్తులను ఉంచి తెప్పోత్సవం నిర్వహించారు. పుష్పమాలలు, విద్యుత్ కాంతులతో శోభాయమానంగా అలంకరించిన హంసవాహనంలో ఉత్తర భాగంలో ఉన్న మంచినీటి చెరువులో తెప్పోత్సవాన్ని భక్తులు తిలకించి తరించారు. ముందుగా అర్చకులు, వేదపండితులు శాస్త్రోక్తంగా గణపతి పూజలు చేశారు. చెరువుకట్టపై ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన స్టాండ్‌లపై నుంచి అర్చకులు పంచహారతులు ఇచ్చారు. ఆలయ కార్య నిర్వహణాధికారి నల్లకాల్వ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో సిబ్బంది ఏర్పాట్లను పర్యవేక్షించారు.

రాజరాజేశ్వరి అలంకారంలో...

మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలలో భాగంగా భ్రమరాంబ అమ్మవారు శ్రీ రాజరాజేశ్వరి అలంకారంలో భక్తులను అనుగ్రహించారు. తెల్లవారుజామున సుప్రభాతసేవ, మహా హారతులతో పూజా కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. నిత్యాపాసన, ఆలయ బలిహరణ, స్వామివారికి మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు, అమ్మవారికి కుంకుమపూజ నిర్వహించారు. ఉదయం 11 గంటలకు పూర్ణాహుతి, వసంతోత్సవం, త్రిశూల స్నానము, అశ్వావాహనముపై భ్రమరాంబ మల్లేశ్వరస్వామివార్ల కల్యాణమూర్తులకు గ్రామోత్సవం నిర్వహించారు. సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా పెదకాకాని భక్తబృందం కోలాట ప్రదర్శనలు, కూచిపూడి నృత్యాలు ప్రదర్శించారు. అధిక సంఖ్యలో భక్తులు విచ్చేసి స్వామివారి హారతులు అందుకున్నారు. భక్తులందరికీ ప్రసాదాలు పంపిణీ చేశారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏసీ నల్లకాల్వ శ్రీనివాసరెడ్డి, పోలీసు, అగ్నిమాపకశాఖ వారు ప్రత్యేక చర్యలు చేపట్టారు.



స్వామివారి పల్లకీ మోస్తున్న దృశ్యం



తెప్పోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే కిలారి వెంకటరోశయ్య

ముగిసిన ఎడ్ల పూటీ లాగుడు పోటీలు

నందిగామ: మహా శివరాత్రిని పురస్కరించుకొని మండల పరిధిలోని దాములూరు కూడలి సంగమేశ్వర స్వామి ఆలయం, గ్రామ రైతు కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉభయ తెలుగు రాష్ట్రాల స్థాయి ఎడ్ల పూటీ లాగుడు పోటీలు మంగళవారం రాత్రితో ముగిశాయి. రసవత్తరంగా జరిగిన ఈ పోటీలో చివరకు సీనియర్ విభాగంలో మొత్తం 10 జట్లు పోటీపడ్డాయి. కృష్ణా జిల్లా కోడూరు మండలం విశ్వనాథ పల్లి గ్రామానికి చెందిన ఉమా మహేశ్వరరావు, తోట్లవల్లూరు మండలం కళ్ళంవారిపాలెంకు చెందిన సాంబశివారెడ్డి ఎడ్ల జత 8 నిమిషాల వ్యవధిలో రెండు క్వింటాళ్ల బరువుతో 3304 అడుగుల దూరాన్ని లాగి ప్రథమ స్థానంలో నిలిచాయి. అదేవిధంగా బాపట్ల జిల్లా చెరుకుపల్లి మండలంకు చెందిన మోహన నాగరాజు ఎడ్ల జత 2973 అడుగుల దూరాన్ని లాగి రెండవ స్థానాన్ని కైవసం చేసుకున్నాయి. బాపట్ల జిల్లా దర్వాజి కొత్తపాలెంకు చెందిన రుద్ర చౌదరి ఎడ్ల జత 2735 అడుగుల దూరాన్ని లాగి మూడవ స్థానాన్ని దక్కించుకున్నాయి. కంకిపాడు కి చెందిన పసుపు నూరి తనుశ్రీ ఎడ్ల జత 2651 అడుగుల దూరాన్ని లాగే నాలుగవ స్థానాన్ని దక్కించుకున్నాయి. గెలుపొందిన వారికి కేడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ కొమ్మినేని రవిశంకర్ బహుమతులు అందజేశారు. ఆలయ చైర్మన్ కనగాల వెంకటేశ్వరరావు, రైతు కమిటీ నాయకులు పాల్గొన్నారు.



పోటీలో తలపడుతున్న ప్రథమ బహుమతి సాధించిన ఎడ్ల జత

పోర్టు నిర్మాణానికి భూములు ఇచ్చిన రైతులకు జేజేలు

మాజీ మంత్రి పేర్ని నాని

చిలకలపూడి(మచిలీపట్నం): బందరు పోర్టు భూసేకరణలో సహకరించిన రైతులకు జేజేలు పలుకుతున్నట్లు రాష్ట్ర మాజీ మంత్రి, బందరు శాసనసభ్యులు పేర్ని వెంకట్రామయ్య (నాని) అన్నారు. భూములు ఇచ్చిన రైతులను మంగళవారం రాత్రి ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో సన్మానించారు. భూసేకరణకు కృషి చేసిన రెవెన్యూ, పోర్టు అభివృద్ధి సంస్థ అధికారులను అభినందించారు. పేర్ని నాని మాట్లాడుతూ కలెక్టర్ రంజిత్ బాషా, జాయింట్ కలెక్టర్ అపరాజితసింగ్, ఆర్డీవో ఐ కిషోర్, తహసీల్దార్ సునీల్‌బాబు సహకారంతో త్వరలో పోర్టు పనులు ప్రారంభించే దిశగా ముందుకు వెళుతున్నామని చెప్పారు. పనులు ప్రారంభానికి ముందు రహదారులు, పరిపాలనా పరమైన భవనాలు నిర్మించడానికి మెగా ఇంజినీరింగ్ కంపెనీకి ఆదేశాలు ఇచ్చారని చెప్పారు. మూడు దశల్లో భూసేకరణ చేపట్టామని, మొదటిదశలో బీచ్‌రోడ్డు నుంచి పోర్టు నిర్మాణ స్థలం వరకు 145.64 ఎకరాలు, రెండోదశలో బీచ్ రోడ్డు నుంచి పోతేపల్లి రైలు గేటు వరకు 50.31 ఎకరాలు, మూడోదశలో పోతేపల్లి నుంచి 216 ప్రధాన జాతీయ రహదారి వరకు 30.64 ఎకరాల భూమిని సేకరించడానికి ఇప్పటికే నోటిఫికేషన్ జారీ చేశామని పేర్కొన్నారు. మొదటి దశలో బీచ్‌రోడ్డు నుంచి పోర్టు నిర్మాణం చేపట్టే స్థలం వరకు ఎంయుడీఏ, ప్రభుత్వ అసైన్డ్ భూమి, పట్టా భూములను సేకరించామని అందుకు మార్కెట్ ధర ప్రకారం రైతులకు నగదును చెల్లించేందుకు బ్యాంకులకు అవార్డు పాస్ చేసి ఆన్‌లైన్ చేశామని వెల్లడించారు. మార్చి చివర లేక ఏప్రిల్ మొదటి వారంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేతుల మీదుగా పోర్టు పనులు ప్రారంభమవుతాయని పేర్ని నాని స్పష్టం చేశారు. పోర్టు అభివృద్ధి సంస్థ ఎండీ విద్యాశంకర్, బందరు ఆర్డీవో ఐ కిషోర్, తహసీల్దార్ సునీల్‌బాబు ఉన్నారు.



భూములు ఇచ్చిన రైతులను సన్మానిస్తున్న మాజీ మంత్రి పేర్ని నాని

యూనియన్ బ్యాంక్ Union Bank of India

పట్టాభిపురం బ్రాంచి

1వ అంతస్తు, శ్రీ మ్యాన్షన్, మెయిన్ రోడ్, పట్టాభిపురం, గుంటూరు - 522006. ఫోన్ : 0863-2230722
e-mail: ubin0550884@unionbankofindia.bank

ఇ.-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూలు 8(6) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన.

[illegible]

1) ఋణగ్రహీత(లు)/ సహ-హామీదారు(లు)/ తనఖాదారు(లు)/ హామీదారు(లు) : 1) మెస్సర్స్ శ్రీ సోమల ట్రేడర్స్, 1వ, 106, ఎసి కాటన్ అసోసియేషన్, మెయిన్ రోడ్, లక్ష్మీపురం, గుంటూరు-522007, 2) శ్రీ సోమల చిన వెంకటసుబ్బారావు [illegible] 6) శ్రీ ఎస్. లక్ష్మీపతి గుప్త [illegible]

బకాయి మొత్తం : ది.31-12-2022 నాటికి రూ.13,34,67,000/- [illegible] మరియు తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఛార్జీలు.

స్థిరాస్తి వివరములు : 1) గుంటూరు జిల్లా, సత్తెనపల్లి మున్సిపల్ లిమిట్స్ [illegible]

రిజర్వుధర : రూ.1,37,58,000/- ధరావత్తు సొమ్ము : రూ.13,75,800/- బిడ్ పెంపుదల : రూ.1,00,000/-

2) గుంటూరు జిల్లా, సత్తెనపల్లి, రైల్వే స్టేషన్ రోడ్డు సమీపాన [illegible] 185 (92.50 + 92.50) చ॥గజాల విస్తీర్ణము గల రెసిడెన్షియల్ ఖాళీ స్థలమునకు సంబంధించిన యావదాస్తి. [illegible]

రిజర్వుధర : రూ.43,94,000/- ధరావత్తు సొమ్ము : రూ.4,39,400/- బిడ్ పెంపుదల : రూ.43,000/-

3) గుంటూరు జిల్లా, క్రొత్త గుంటూరు మున్సిపల్ కార్పోరేషన్ లిమిట్స్ [illegible] 655.50 చ॥గజాల విస్తీర్ణము గల రెసిడెన్షియల్ ఖాళీ స్థలమునకు సంబంధించిన యావదాస్తి. [illegible]

రిజర్వుధర : రూ.37,36,000/- ధరావత్తు సొమ్ము : రూ.3,73,600/- బిడ్ పెంపుదల : రూ.37,000/-

4) గుంటూరు జిల్లా, నరసరావుపేట, సత్తెనపల్లి రోడ్డు [illegible] 466.60 చ॥గజాల విస్తీర్ణము గల రెసిడెన్షియల్ ఖాళీ స్థలమునకు సంబంధించిన యావదాస్తి. [illegible]

రిజర్వుధర : రూ.1,02,77,000/- ధరావత్తు సొమ్ము : రూ.10,27,700/- బిడ్ పెంపుదల : రూ.1,00,000/-

5) గుంటూరు జిల్లా, క్రొత్త గుంటూరు మున్సిపల్ కార్పోరేషన్ లిమిట్స్ [illegible] 600 చ॥గజాల విస్తీర్ణము గల ప్లాట్ నెం.77లోని రెసిడెన్షియల్ ఖాళీ స్థలమునకు సంబంధించిన యావదాస్తి. [illegible]

రిజర్వుధర : రూ.34,20,000/- ధరావత్తు సొమ్ము : రూ.3,42,000/- బిడ్ పెంపుదల : రూ.34,000/-

6) గుంటూరు జిల్లా, సత్తెనపల్లి మున్సిపల్ లిమిట్స్, నాగార్జున నగర్ [illegible] 360 (180 + 180) చ॥గజాల విస్తీర్ణము గల రెసిడెన్షియల్ ఖాళీ స్థలమునకు సంబంధించిన యావదాస్తి. [illegible]

రిజర్వుధర : రూ.1,14,57,000/- ధరావత్తు సొమ్ము : రూ.11,45,700/- బిడ్ పెంపుదల : రూ.1,00,000/-

7) గుంటూరు జిల్లా, సత్తెనపల్లి మున్సిపల్ లిమిట్స్, నాగార్జున నగర్ [illegible] 360 (180 + 180) చ॥గజాల విస్తీర్ణము గల రెసిడెన్షియల్ ఖాళీ స్థలమునకు సంబంధించిన యావదాస్తి. [illegible]

రిజర్వుధర : రూ.1,14,57,000/- ధరావత్తు సొమ్ము : రూ.11,45,700/- బిడ్ పెంపుదల : రూ.1,00,000/-

8) గుంటూరు జిల్లా, గుంటూరు, బ్రాడీపేట ఎక్స్‌టెన్షన్ [illegible] 333.1/3 చ॥గజాల విస్తీర్ణము గల [illegible] రెసిడెన్షియల్ భవనమునకు సంబంధించిన యావదాస్తి. [illegible]

రిజర్వుధర : రూ.2,41,52,000/- ధరావత్తు సొమ్ము : రూ.24,15,200/- బిడ్ పెంపుదల : రూ.1,00,000/-

విక్రయమునకు సంబంధించిన నియమ నిబంధనల వివరములకు దయచేసి బ్యాంక్ సంబంధించిన లింక్ www.unionbankofindia.com ను దర్శించగలరు.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్ 2002 లోని రూలు 8(6)/రూలు 9(1) అనుసరించి చట్టబద్ధమైన 15 రోజుల అమ్మకపు నోటీసు. [illegible]

ప్రదేశం : గుంటూరు, తేది : 21-02-2023 సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పట్టాభిపురం బ్రాంచ్, గుంటూరు.

పంజాబ్ నేషనల్ బ్యాంక్ (భారత ప్రభుత్వ రంగ సంస్థ) ... విశ్వాసానికి మరో పేరు !

CIRCLE SASTRA CENTRE
27-33-40, మొదటి అంతస్తు, గూడవల్లి వారి వీధి, బీసెంట్ రోడ్ క్రాస్, గవర్నర్‌పేట, విజయవాడ-520002,
ఫోన్ : 0866-2571633, 2571634, E-Mail: cs8332@pnb.co.in

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6)లోని నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)

ఇందుమూలముగా నోటీసు జారీచేస్తూ, యావన్మంది ప్రజానీకానికి మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు) & హామీదారు(లు)కు నోటీసు జారీచేస్తూ తెలియజేయునది ఏమనగా, దిగువ సెక్యూర్డు క్రెడిటార్ గారికి తనఖా ఉంచిన / ఛార్జిలో ఉన్న స్థిరాస్తులను నిర్మాణాత్మకంగా / భౌతికంగా / సాంకేతికంగా బ్యాంకు అధీకృత అధికారిగారు సెక్యూర్డు క్రెడిటార్ గారు స్వాధీనత తీసుకుని వాటిని "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలానే పద్ధతి, అక్కడ ఏమున్నదో అదే పద్ధతిపై" దిగువ పట్టికలో తెలిపిన తేదీలలో బ్యాంకు / సెక్యూర్డు క్రెడిటార్ గారు సదరు ఋణగ్రహీత(లు) / హామీదారు(లు) నుండి రావలసిన బకాయిలను వసూలు నిమిత్తం ఈ నోటీసు జారీచేస్తున్నారు. ప్రతి ఆస్తికి ఎదుట దిగువ పట్టికలో రిజర్వు ధర & ధరావత్తు వివరములు తెలుపబడినవి.

1) ఋణగ్రహీత పేరు/బ్యాంకుకు మొత్తం బకాయిలు: మెస్సర్స్ శ్రీ సూర్య కాటన్ ట్రేడర్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్ : శ్రీ జి.వేణుగోపాల్‌రెడ్డి, (అకౌంట్ నెం.0195008700011419) డి.నెం.4-23-42, ముత్యాలరెడ్డి నగర్, అమరావతి రోడ్డు, గుంటూరు. హామీదారు : జి.శివ నాగి రెడ్డి. బ్రాంచ్ ఆఫీస్: పంజాబ్ నేషనల్ బ్యాంక్, స్టేషన్ రోడ్డు, గుంటూరు-(019500), డిమాండ్ నోటీసు తేది.08-04-2021 ప్రకారం తేది: 31-03-2021 నాటికి బకాయి రూ.3,29,95,879.87 పై. (అక్షరాల మూడు కోట్ల ఇరవై తొమ్మిది లక్షల తొంభై అయిదు వేల ఎనిమిది వందల డెబ్బై తొమ్మిది రూపాయల ఎనభై ఏడు పైసలు మాత్రమే) + తేది.01-04-2021 నుండి తదుపరి వడ్డీ, ఛార్జీలు, వ్యయాలు, (డిమాండ్ నోటీసు తరువాత ఏవైనా చెల్లింపు ఉన్న యెడల మినహాయించబడును). సాంకేతిక స్వాధీనతా తేది : 06-10-2021.

బయానా చెల్లింపునకు ఆఖరు తేది : 09-03-2023, సాయంత్రం 4 గం॥ల లోపు | బిడ్ పెంపుదల మొత్తం : 10,000/-

ఇ -వేలం తేది మరియు సమయం : 10-03-2023 ఉ॥ 11.00 గం॥ల నుండి మ॥ 2.00 గం॥ల వరకు

సెక్యూరిటీ / ఆస్తుల వివరాలు మరియు ఆస్తుల యజమాని / తనఖా పెట్టిన వ్యక్తి పేరు	రిజర్వు ధర	బయానా (ఇఎమ్‌డి)
శ్రీ గుండ్రెడ్డి శివనాగిరెడ్డి గారి పేరున గల ఆస్తి: ఐటమ్ నెం.1 : గుంటూరు జిల్లా-522016, అమరావతి రోడ్డు మండలం, నరుకుళ్ళపాడు గ్రామం మరియు పోస్టు, నరుకుళ్ళపాడు డి.నెం.20/1లోని ఎ.1.90 సెంట్లు విస్తీర్ణంలోని ప్లాటు నెం.2లో గల 1082 చ॥గ॥లు ఖాళీ భూమి. హద్దులు : తూర్పు : ఎం.ఉమామహేశ్వరరెడ్డి పేరున గల షెడ్యూల్-సిలోని భూమి, దక్షిణం : 40' వెడల్పు రోడ్డు, పడమర : గుంటూరు నుండి అమరావతికి వెళ్ళు రోడ్డు మార్జిన్, ఉత్తరం : గారపాటి వెంకట మురళీ గారి ఆస్తి. ఐటమ్ నెం.2: గుంటూరు జిల్లా-522016, అమరావతి రోడ్డు మండలం, నరుకుళ్ళపాడు గ్రామం మరియు పోస్టు, నరుకుళ్ళపాడు డి.నెం.20/1లోని ఎ.1.90 సెంట్లు విస్తీర్ణంలోని ప్లాటు నెం.6లో గల 152 చ॥గ॥లు ఖాళీ భూమి. హద్దులు : తూర్పు : 40' వెడల్పు రోడ్డు, దక్షిణం : 40' వెడల్పు రోడ్డు, పడమర : బి-షెడ్యూల్ ఆస్తి అనగా యేనుగంటి లక్ష్మయ్య గారి పేరున గల ప్లాటు నెం.5, ఉత్తరం : గారపాటి వెంకట మురళీ గారి ఆస్తి. ఐటమ్ నెం.3: గుంటూరు జిల్లా-522016, అమరావతి రోడ్డు మండలం, నరుకుళ్ళపాడు గ్రామం మరియు పోస్టు, నరుకుళ్ళపాడు డి.నెం.20/1లోని ఎ.1.90 సెంట్లు విస్తీర్ణంలోని ప్లాటు నెం.8లో గల 500 చ॥గ॥లు ఖాళీ భూమి. హద్దులు : తూర్పు : ఎ-షెడ్యూల్ యొక్క ఐటమ్ నెం.6, దక్షిణం : విప్పుల సుధాకర్‌రెడ్డి గారి ప్లాటు నెం.16 స్థలం, పడమర : 40' వెడల్పు రోడ్డు, ఉత్తరం : 40' వెడల్పు రోడ్డు. ఐటమ్ నెం.4: గుంటూరు జిల్లా-522016, అమరావతి రోడ్డు మండలం, నరుకుళ్ళపాడు గ్రామం మరియు పోస్టు, నరుకుళ్ళపాడు డి.నెం.20/1లోని ఎ.1.90 సెంట్లు విస్తీర్ణంలోని ప్లాటు నెం.9లో గల 308 చ॥గ॥లు ఖాళీ భూమి. హద్దులు : తూర్పు : ఎ-షెడ్యూల్ యొక్క ఐటమ్ నెం.5, దక్షిణం : 40' వెడల్పు రోడ్డు, పడమర : 40' వెడల్పు రోడ్డు, ఉత్తరం : కొనరాజు నాగ చౌదరి గారి ఆస్తి. ఐటమ్ నెం.5: గుంటూరు జిల్లా-522016, అమరావతి రోడ్డు మండలం, నరుకుళ్ళపాడు గ్రామం మరియు పోస్టు, నరుకుళ్ళపాడు డి.నెం.20/1లోని ఎ.1.90 సెంట్లు విస్తీర్ణంలోని ప్లాటు నెం.10లో గల 182 చ॥గ॥లు ఖాళీ భూమి. హద్దులు : తూర్పు : బి-షెడ్యూల్ యొక్క స్థలం, యేనుగంటి లక్ష్మయ్య గారి పేరున గల ఐటమ్ నెం.4 (ప్లాటు నెం.11) ఆస్తి, దక్షిణం : 40' వెడల్పు రోడ్డు, పడమర : జి.శివనాగిరెడ్డి గారి పేరున గల ఎ-షెడ్యూల్ యొక్క ఐటమ్ నెం.4 (ప్లాటు నెం.9), ఉత్తరం : కొనరాజు నాగ చౌదరి గారి ఆస్తి. ఐటమ్ నెం.6: గుంటూరు జిల్లా-522016, అమరావతి రోడ్డు మండలం, నరుకుళ్ళపాడు గ్రామం మరియు పోస్టు, నరుకుళ్ళపాడు డి.నెం.20/1లోని ఎ.1.90 సెంట్లు విస్తీర్ణంలోని ప్లాటు నెం.12లో గల 292 చ॥గ॥లు ఖాళీ భూమి. హద్దులు : తూర్పు : ఎ-షెడ్యూల్ యొక్క ఐటమ్ నెం.7, దక్షిణం : విప్పుల సుధాకర్‌రెడ్డి గారి ప్లాటు నెం.16, పడమర : ఎ-షెడ్యూల్ యొక్క ఐటమ్ నెం.3, ఉత్తరం : 40' వెడల్పు రోడ్డు. ఐటమ్ నెం.7: గుంటూరు జిల్లా-522016, అమరావతి రోడ్డు మండలం, నరుకుళ్ళపాడు గ్రామం మరియు పోస్టు, నరుకుళ్ళపాడు డి.నెం.20/1లోని ఎ.1.90 సెంట్లు విస్తీర్ణంలోని ప్లాటు నెం.15లో గల 384 చ॥గ॥లు ఖాళీ భూమి. హద్దులు : తూర్పు : మండూరి వెంకట రావు గారి ఆస్తి, దక్షిణం : విప్పుల సుధాకర్‌రెడ్డి గారి ప్లాటు నెం.16 స్థలం, పడమర: ఎ-షెడ్యూల్ యొక్క ఐటమ్ నెం.6, ఉత్తరం: 40' వెడల్పు రోడ్డు.	రూ. 82.20 లక్షలు	రూ. 8.22 లక్షలు

2) ఋణగ్రహీత పేరు/బ్యాంకుకు మొత్తం బకాయిలు: మెస్సర్స్ కామాక్షి ఎంటర్‌ప్రైజెస్, ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్ : శ్రీ కందిమళ్ళ శ్రీకాంత్, (A/C No. 0195008700010447, 019500IL00000686, 019500IB00010133 & 019500IB00010160) డి.నెం.4-5-29/83ఎ. 4/3, విద్యా నగర్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ – 522006. హామీదారులు: శ్రీ కందిమళ్ళ నాగేశ్వరరావు, శ్రీ జగద్గురు కాటన్ మిల్స్ లిమిటెడ్, శ్రీమతి కందిమళ్ళ తులసీ దేవి. బ్రాంచ్ ఆఫీస్: పంజాబ్ నేషనల్ బ్యాంక్, స్టేషన్ రోడ్డు, గుంటూరు-(019500), డిమాండ్ నోటీసు తేది.15-05-2021 ప్రకారం తేది: 10-05-2021 (ఎన్‌పిఎ తేది) నాటికి బకాయి రూ.5,33,35,770.70 పై. (అక్షరాల ఐదు కోట్ల ముప్పై మూడు లక్షల ముప్పై ఐదు వేల ఏడు వందల డెబ్బై రూపాయల డెబ్బై పైసలు మాత్రమే) + తేది.01-05-2021 నుండి తదుపరి వడ్డీ, ఛార్జీలు, వ్యయాలు, (డిమాండ్ నోటీసు తరువాత ఏవైనా చెల్లింపు ఉన్న యెడల మినహాయించబడును). సాంకేతిక స్వాధీనతా తేది : 29-12-2021.

బయానా చెల్లింపునకు ఆఖరు తేది : 09-03-2023, సాయంత్రం 4 గం॥ల లోపు | బిడ్ పెంపుదల మొత్తం : 10,000/-

ఇ -వేలం తేది మరియు సమయం : 10-03-2023 ఉ॥ 11.00 గం॥ల నుండి మ॥ 2.00 గం॥ల వరకు

సెక్యూరిటీ / ఆస్తుల వివరాలు మరియు ఆస్తుల యజమాని / తనఖా పెట్టిన వ్యక్తి పేరు	రిజర్వు ధర	బయానా (ఇఎమ్‌డి)
ప్రకాశం జిల్లా, మార్టూరు గ్రామం మరియు మండలం, జగద్గురు కాటన్ మిల్స్, డి.నెం.7/90, 7వ బ్లాక్, డి.నెం.645/ఎ లోని 661.66 చ॥గ॥లు + 6727.60 చ॥గ॥ల విస్తీర్ణం గల యావత్తు ఆస్తి. హద్దులు : తూర్పు : సర్కార్ డొంక – 186.02 అ॥లు, పడమర : కందిమళ్ళ వీర రాఘవయ్య గారి ఆస్తి – 146.00 అ॥లు, ఉత్తరం : బుల్లయ్య – 422.03 అ॥లు, దక్షిణం : పోలిశెట్టి ఏకానంద గుప్త మరియు ఇతరుల ఆస్తి – 313.00 అ॥లు, మరలా దక్షిణం : కందిమళ్ళ వీర రాఘవయ్య గారి ఆస్తి – 63.00 అ॥లు, మరలా పడమర : గ్రాండ్ ట్రంక్ రోడ్డు మార్జిన్ – 26.06 అ॥లు,	రూ. 205.20 లక్షలు	రూ. 20.52 లక్షలు

3) ఋణగ్రహీత పేరు/బ్యాంకుకు మొత్తం బకాయిలు: మెస్సర్స్ సుజాత ఇంజనీరింగ్ వర్క్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్ : శ్రీమతి ముసగాల సుజాత, (A/C No 0195008700011783) డి.నెం.11-2-6, 6వ లేన్, రాజాస్ గార్డెన్, వార్డు నెం.10, గుంటూరు – 522001. హామీదారు: శ్రీమతి వరగాని వెంకట కుమారి. బ్రాంచ్ ఆఫీస్: పంజాబ్ నేషనల్ బ్యాంక్, స్టేషన్ రోడ్డు, గుంటూరు-(019500), డిమాండ్ నోటీసు తేది.03-04-2021 ప్రకారం తేది: 31-03-2021 నాటికి బకాయి రూ.16,75,458.95 పై. (అక్షరాల పదహారు లక్షల డెబ్బై ఐదు వేల నాలుగు వందల యాభై ఎనిమిది రూపాయల తొంభై ఐదు పైసలు మాత్రమే) + తేది.01-04-2021 నుండి తదుపరి వడ్డీ, ఛార్జీలు, వ్యయాలు, (డిమాండ్ నోటీసు తరువాత ఏవైనా చెల్లింపు ఉన్న యెడల మినహాయించబడును). సాంకేతిక స్వాధీనతా తేది : 24-11-2021.

బయానా చెల్లింపునకు ఆఖరు తేది : 09-03-2023, సాయంత్రం 4 గం॥ల లోపు | బిడ్ పెంపుదల మొత్తం : 10,000/-

ఇ -వేలం తేది మరియు సమయం : 10-03-2023 ఉ॥ 11.00 గం॥ల నుండి మ॥ 2.00 గం॥ల వరకు

సెక్యూరిటీ / ఆస్తుల వివరాలు మరియు ఆస్తుల యజమాని / తనఖా పెట్టిన వ్యక్తి పేరు	రిజర్వు ధర	బయానా (ఇఎమ్‌డి)
శ్రీమతి వరగాని వెంకట కుమారి గారి పేరున గల ఆస్తి, డాక్యుమెంట్ నెం.771/2019, తేది.02.04.2019 ప్రకారం : గుంటూరు జిల్లా, పెదకూరపాడు సబ్ డివిజన్, నరసరావుపేట రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, నెమలికల్లు గ్రామం, డి.నెం.395-సి2లోని ఎ.2.50 సెంట్ల మొత్తంలో ఎ.0.20 సెంట్ల విస్తీర్ణం గల ఖాళీ స్థలం భూమి యావత్తు ఆస్తి. హద్దులు : తూర్పు : వరగాని విజయ నాగమల్లేశ్వరి గారి స్థలం – 38 అ॥లు, దక్షిణం : నామాల అంజలి, బలుసుపాటి శ్రీనివాసరావు గార్ల ఇండ్లు – 96.6 అ॥లు మరియు 15 అ॥ల వెడల్పు పంచాయితీ బజారు – 15 అ॥లు, మొత్తం 111.6 అ॥లు, పడమర : ముసగాల సతీష్ కుమార్ గారి ఇల్లు – 38 అ॥లు, ఉత్తరం : 12 అ॥ల వెడల్పు మార్గం – 111.6 అ॥లు.,	రూ. 8.45 లక్షలు	రూ. 0.90 లక్షలు

ఇ-వేలం నియమ నిబంధనలు:
1. సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని నియమ & నిబంధనలను అనుసరించి దిగువ తదుపరి తెలిపిన నిబంధనలను అనుసరించి అమ్మకం జరుపబడును.
2. ఆస్తులను 'ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే పద్ధతి, అక్కడ ఏమున్నవో అదే పద్ధతిపై" విక్రయించబడతాయి.
3. అధీకృత అధికారి గారి పరిజ్ఞానం పైన తెలిపిన షెడ్యూలులోని సెక్యూర్డు ఆస్తికి సంబంధించిన ఉత్తమ వివరముల మేరకు తెలుపబడినవి. కాని సదరు వివరములలోని తప్పులకు, తప్పుడు వివరములకు, వదిలివేయబడుటలకు అధీకృత అధికారి గారి సమాధానం తెలుపవలసిన అవసరం లేదు.
4. అమ్మకం ఇ-వేలం పోర్టల్ https://www.mstcecommerce.com ద్వారా ఆన్‌లైన్‌లో దిగువ సంతకందారు తేది.10-03-2023 ఉదయం 11.00 గం॥ల నుండి మ॥2.00 గం॥ల వరకు నిర్వహించబడును.
5. అమ్మకం యొక్క పూర్తి వివరములతో నియమ నిబంధనల కొరకు దయచేసి www.ibapi.in, www.tender.gov.in, www.mstcecommerce.com, https://eprocure.gov.in/epublish/app వెబ్‌సైటులు చూడవలెను.

తేది : 20-02-2023
ప్రదేశం : విజయవాడ

SARFAESI చట్టం 2002 లోని రూలు 8(6) ప్రకారం చట్టబద్ధమైన అమ్మకం ప్రకటన

సం/- అధీకృత అధికారి
పంజాబ్ నేషనల్ బ్యాంక్

రెచ్చిపోదాం బ్రదర్

విహారం.. వినోదం.. వీకెండ్ పార్టీ!

- నరికొత్త ఆనందాల కోసం ప్రజల వెతుకులాట
- బృందాలుగా ఏర్పడి విహారయాత్రలు
- స్నేహితులతో కలిసి రిసార్ట్స్‌లో పార్టీలు
- అలాంటి వారిలో 30 నుంచి 45 ఏళ్ల వారే ఎక్కువ
- స్నేహితుల పార్టీలతో చిక్కుల్లో మహిళలు



లబ్బీపేట(విజయవాడతూర్పు) : కోవిడ్ తర్వాత ప్రజలు కొత్త ఆనందాన్ని వెతుక్కుంటున్నారు. వినోదానికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ సంతోషంగా గడిపేందుకు ఆసక్తి చూపుతున్నారు. కొత్త పరిచయాలు పెంచుకుని బృందాలుగా ఏర్పడి విహార ప్రాంతాలను సందర్శిస్తున్నారు. వీకెండ్ వచ్చిందంటే చాలు.. ఏదో ఒక పార్టీకి ప్లాన్ చేస్తున్నారు. కొందరు కుటుంబాలతో కలిసి వెళ్తుండగా, మరికొందరు స్నేహితులు(మహిళలు, పురుషులు కలిసి) బృందాలుగా ఏర్పడి విహార యాత్రలను వెళుతున్నారు. వాటర్ ఫాల్స్, ఫారెస్ట్‌లో క్యాంప్‌ఫైర్స్, రిసార్ట్స్‌కి వెళ్లి సరదాగా గడపడం, తరచూ పార్టీలు ఏర్పాటు చేసుకోవడం వంటివి చేస్తున్నారు. ఇటీవల కాలంలో నగరంలో ఈ సంస్కృతి బాగా పెరిగింది. ఫ్యామిలీ పరంగా చేస్తున్న యాత్రలు బాగానే సాగుతున్నా, స్నేహితుల గ్రూపుల్లో విష సంస్కృతి వేళ్లూనుకుంటున్నట్లు తెలుస్తోంది.

ఉన్నన్ని రోజులు సంతోషంగా జీవించాలని..

ఒకప్పుడు జీవితంలో స్థిరపడిన తర్వాత, పిల్లలు సెటిల్ అయ్యాక విహార యాత్రలు చేద్దాంలే అనుకునే వారు. కానీ కోవిడ్ లాంటి విపత్తు చూశాక జీవితం ఎప్పుడు ముగుస్తుందో తెలీని పరిస్థితి నెలకొంది. ప్రజల ఆలోచనలు మారాయి. తమ కోర్కెల్ని తీర్చుకునేందుకు తాపత్రయ పడుతున్నారు. ఉన్నన్ని రోజులు సంతోషంగా జీవించాలని కోరుకుంటున్నారు. అందులో భాగంగా కొత్త ఆనందాలను వెతుక్కుంటున్నారు. టూరిస్ట్ ప్రాంతాలను సందర్శించడం, స్నేహితులతో కలిసి పార్టీలు చేసుకోవడం, కల్చరల్ ప్రోగ్రామ్స్, విందులు, వినోదాలు ఏర్పాటు చేసుకోవడం వంటివి చేస్తున్నారు.

> **కుటుంబాలతో వెళ్లండి..**
>
> 
>
> కరోనా తర్వాత ప్రజల ఆలోచనా విధానాల్లో చాలా మార్పు వచ్చింది. కుటుంబ సభ్యులతో ఎక్కువగ గడిపేందుకు చాలా మంది ప్రాధాన్యం ఇస్తున్నారు. వారితో కలిసి విహారయాత్రలకు వెళ్లడం చేస్తున్నారు. మరికొందరు స్నేహితులతో పురుషులు, మహిళలు కలిసి బృందాలుగా ఏర్పడి వీకెండ్ పార్టీల పేరిట రిసార్ట్స్‌కి వెళ్తున్నారు. ఇలాంటి గ్రూపులతోనే ఇబ్బందులు తలెత్తుతున్నాయి. అనైతిక బంధాలకు దారితీసున్నాయి. వివాహ బంధాలను తెంచేస్తున్నాయి. ఈ తరహా సమస్యలతో కొందరు దంపతులు మా వద్దకు వస్తున్నారు. వారికి కౌన్సెలింగ్ ఇచ్చి పంపుతున్నాం.
>
> – డాక్టర్ గర్రే శంకరరావు, సైకాలజిస్టు , విజయవాడ

ఆ వయసు వారే..

ఇలా పార్టీలు ఏర్పాటు చేసుకునే వారిలో 30 నుంచి 45 ఏళ్ల మధ్య వయస్సువారే ఎక్కువగా ఉంటున్నారు. ఆ వయస్సులోనే అవధుల్లేని ఆనందం పొందాలనే కోర్కెలు ఎక్కువగా ఉంటాయని మానసిక నిపుణులు చెబుతున్నారు. ఇప్పటి వరకూ ఆ వయస్సులో పిల్లల చదువులు, కుటుంబ బాధ్యతలతో బిజీగా ఉండేవారని, కానీ నేడు పరిస్థితులు మారాయని, నిత్యం సంతోషంగా, ఆనందంగా గడిపేందుకే ఎక్కువ ఆసక్తి చూపుతున్నారని చెబుతున్నారు.

వీకెండ్ వచ్చిందంటే చాలు.. ఏదో ఒక పార్టీకి ప్లాన్ చేసుకుంటూ జీవితాన్ని ఎంజాయ్ చేయాలనే ఆలోచనలు చేస్తున్నారు. చదువుకునే రోజుల్లో స్నేహితులు, కొత్త పరిచయాలతో మహిళలు, పురుషులతో కలిసి ఏర్పాటైన గ్రూపులతో ఒక్కోసారి మహిళలు చిక్కుల్లో పడుతున్నారు. స్నేహితుల మధ్య జరుగుతున్న రిసార్ట్ పార్టీలు అనైతిక సంబంధాలకు దారితీస్తున్నాయి. ఇది కుటుంబాల మధ్య వివాదాలకు కారణమవుతోంది. కొన్ని సందర్భాల్లో వివాహ బంధాలు తెగిపోతున్నాయి. ఏదైనా ఒక పరిమితి వరకూ చేస్తే మంచిదని, శృతి మించితే అది విశృంఖలతకు దారితీస్తుందని మానసిక నిపుణులు హెచ్చరిస్తున్నారు.



వైఎస్సార్ హెల్త్ వర్సిటీ క్రికెట్ జట్టు ఎంపిక



డాక్టర్ వైఎస్సార్ హెల్త్ యూనివర్శిటీ క్రికెట్ జట్టును అభినందిస్తున్న వీసీ డాక్టర్ కె.బాబ్జి, రిజిస్ట్రార్ డాక్టర్ వి.రాధికారెడ్డి

విజయవాడ స్పోర్ట్స్: దక్షిణ భారత అంతర విశ్వ విద్యాలయాల క్రికెట్ పోటీలకు ప్రాతినిధ్యం వహించే డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్య విశ్వవిద్యాలయం జట్టును ఎంపిక చేసినట్లు విశ్వవిద్యాలయ క్రీడా విభాగ కార్యదర్శి డాక్టర్ ఇ.త్రిమూర్తులు తెలిపారు. ఇటీవల నిర్వహించిన జట్టు ఎంపిక పోటీల్లో విశ్వవిద్యాలయం పరిధిలోని అన్ని కళాశాలల క్రీడాకారులు పాల్గొన్నట్లు చెప్పారు.

వీరిలో అత్యంత ప్రతిభ కనబర్చిన జి.శివనిరంజన్‌రెడ్డి(ఎన్‌ఆర్‌ఐ మెడికల్ కాలేజీ, చినకాకాని), సి.హెచ్.నితిక్(డాక్టర్ పిన్నమనేని సిద్ధార్థ మెడికల్ కాలేజీ, చినఅవుటపల్లి), డి.నిఖిల్(డాక్టర్ పిన్నమనేని సిద్ధార్థ మెడికల్ కాలేజీ, చినఅవుటపల్లి), కె.ఎ.సాయికిరణ్(కర్నూలు మెడికల్ కాలేజీ, కర్నూలు), పి.ధనుంజయనాయుడు(ఏఎస్ఆర్ఏఎం మెడికల్ కాలేజీ, ఏలూరు), డి.అశ్వంత్(నారాయణ మెడికల్‌కాలేజీ, నెల్లూరు), షేక్ అహ్మద్‌బుబుల్(రంగరాయ మెడికల్ కాలేజీ, కాకినాడ), పి.సునీల్‌కుమార్(జీఎస్ఎల్ మెడికల్ కాలేజీ, రాజమండ్రి), షేక్ గంజీకుతుబ్(జీఎస్ఎల్ మెడికల్ కాలేజీ, రాజమండ్రి), ఎస్.నితిన్(సిద్ధార్థ మెడికల్ కాలేజీ, విజయవాడ), పి.ఎస్.వి.కౌశిక్(సిద్ధార్థ మెడికల్ కాలేజీ, విజయవాడ), జి.రాకేష్‌చౌదరి(గ్రేట్ ఈస్టర్న్ మెడికల్ స్కూల్, శ్రీకాకుళం), కె.ఆదిత్య(పీఈఎస్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్, కుప్పం), ఆర్.పూర్ణచందర్(ఆంధ్ర మెడికల్ కాలేజీ, విశాఖపట్నం), టి.శివాజీ(ప్రభుత్వ దంత వైద్యశాల, కడప), కె.వెంకటఉదయ్‌కుమార్(ఎన్‌ఆర్‌ఐ కాలేజ్ ఆఫ్ ఫిజియోథెరపి, చినకాకాని) జట్టుకు ఎంపికైనట్లు చెప్పారు. ఈ నెల 23 నుంచి బెంగుళూరులోని రెవ యూనివర్శిటీలో జరిగే పోటీల్లో ఈ జట్టు పాల్గొంటుందన్నారు. జట్టుకు ఎంపికైన క్రీడాకారులను డాక్టర్ వైఎస్సార్ హెల్త్ వర్శిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ కె.బాబ్జి, రిజిస్ట్రార్ డాక్టర్ వి.రాధికారెడ్డి యూనివర్శిటీ క్యాంపస్‌లో మంగళవారం అభినందించారు.

ప్రపంచ పర్యాటక కేంద్రంగా అంబేడ్కర్ స్మృతివనం

రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యులు సీహెచ్ ఆనంద ప్రకాష్, కాలే పుల్లారావు



స్మృతివనం నిర్మాణ పనులు పరిశీలిస్తున్న ఎస్సీ కమిషన్ సభ్యులు ఆనంద ప్రకాష్, కాలే పుల్లారావు

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): ప్రపంచ పర్యాటక కేంద్రంగా డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహం, స్మృతివనాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీర్చిదిద్దడం అభినందనీయమని రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యులు సీహెచ్ ఆనంద ప్రకాష్, కాలే పుల్లారావు అన్నారు. ఎన్టీఆర్ జిల్లా విజయవాడ స్వరాజ్ మైదానంలో నిర్మిస్తున్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ స్మృతి వనం పనులను మంగళవారం సాంఘిక సంక్షేమ అధికారులతో కలిసి వారు పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ రూ.268 కోట్ల నిధులతో ప్రపంచ పర్యాటకులను ఆకర్షించే విధంగా దేశంలోనే అత్యంత భారీ విగ్రహాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేస్తోందన్నారు. నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని ఇప్పటికే పెడస్టల్ పనులు పూర్తయ్యాయని, కన్వెన్షన్ పనులకు సంబంధించి బేస్మెంట్, ఫ్లోరింగ్ పనులు పూర్తిచేశారన్నారు. ఏప్రిల్ 14వ తేదీ బీ ఆర్ అంబేడ్కర్ జయంతి రోజున సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విగ్రహాన్ని ప్రారంభించి జాతికి అంకితం చేయనున్నారని ఆయన తెలిపారు. విజయవాడ నడిబొడ్డున 125 అడుగుల డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జునకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సబ్ ప్లాన్ నిధులు దుర్వినియోగం అవుతున్నాయని ప్రతిపక్షాలకు చెందిన కొందరు దళిత నాయకులు చేస్తున్న ఆరోపణల్లో వాస్తవం లేదన్నారు. దీనిపై తాము ఏ చర్చకైనా సిద్ధమని సవాల్ చేశారు. కార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి బీవీ విజయభారతి, దళిత నాయకులు బూదల శ్రీను, నలకుర్తి రమేష్, కాలే వెంకటరమణరావు, లేళ్లపూడి లాజర్, కేసీపీ ప్రాజెక్టు మేనేజర్ కృష్ణ మోహన్ తదితరులు ఉన్నారు.

మాతృభాషలో మాట్లాడడం ఆత్మగౌరవ చిహ్నం



అమ్మనుడి సంపాదకీయాలను ఆవిష్కరిస్తున్న బుద్ధప్రసాద్, సామల రమేష్‌బాబు, ముక్తేశ్వరరావు తదితరులు

విజయవాడకల్చరల్: మాతృభాషా పరిరక్షణ కోసం కృషి చేయాలని మాతృభాషలోనే మాట్లాడడం ఆత్మగౌరవంగా భావించాలని అమ్మనుడి సంపాదకుడు డాక్టర్ సామల రమేష్ బాబు అన్నారు. తెలుగు భాషోద్యమ సమాఖ్య ఆధ్వర్యంలో మొగల్రాజపురంలోని సిద్ధార్థ కళాశాలలో మంగళవారం భాషోద్యమ సమాఖ్య 20 వ వార్షికోత్సవం, అమ్మనుడి సంపాదకీయాల సమాహారం, అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం, భాషోద్యమ వెబ్ సైట్ ప్రారంభ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న సామల రమేష్ బాబు మాట్లాడుతూ యువతను భాషోద్యమం వైపు నడిపించాల్సిన అవసరముందన్నారు. తాము 2003లో భాషోద్యమ సమాఖ్యను ప్రారంభించామన్నారు. పంజాబ్ యూనివర్సిటీ ఆచార్యుడు జోగా సింహ మాట్లాడుతూ నేడు ప్రపంచ వ్యాప్తంగా మాతృభాష అవసరాన్ని ప్రజలు, పాలకులు గుర్తిస్తున్నారని దానిని స్వాగతించాల్సిన అవసరముందన్నారు. మాతృభాషను విస్మరిస్తే మనుగడ లేదన్నారు. భాషోద్యమ సమాఖ్య అధ్యక్షుడు గారపాటి ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ సమాఖ్య ద్వారా మాతృభాష ఆవశ్యకతపై సదస్సులు నిర్వహిస్తునట్లు తెలిపారు. హైదరాబాద్ విశ్వవిద్యాలయం పూర్వపు ఉపాధ్యక్షుడు ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్ మాట్లాడుతూ నేడు దేశంలో విద్యావిధానంలో వస్తున్న మార్పులను పరిశీలించాల్సిన అవసముందన్నారు. ప్రపంచ తెలుగు రచయితల సంఘం గౌరవ అధ్యక్షుడు మండలి బుద్ధప్రసాద్, విశ్రాంత ఐఎఎస్ అధికారి ముక్తేశ్వరరావు మాతృభాష అవశ్యకత అంశంగా ప్రసంగించారు. అమ్మనుడి సంపాదకీయాలను అతిథులు ఆవిష్కరించారు. భాషోద్యమ వెబ్ సైట్‌ను అతిధులు ఆవిష్కరించారు. విద్యార్థులతో జరిగిన ముఖాముఖి కార్యక్రమంలో పలు కళాశాలల నుంచి వచ్చిన విద్యార్థులకు మాతృభాష ఆవశ్యకతను వివరించారు.

మాతృభాషతోనే మనో వికాసం

విజయవాడ కల్చరల్: మాతృభాషతోనే మనో వికాసం కలుగుతుందని మాతృభాషా ఉద్యమం ఇంటినుంచే ప్రారంభం కావాలని విశ్రాంత అధ్యాపకుడు డాక్టర్ గుమ్మా సాంబశివరావు అన్నారు. ఎంబీవీకే సాంస్కృతిక కేంద్రం ఆధ్వర్యంలో బందరు రోడ్డులోని ఎంబీవీకే భవన్‌లో మంగళవారం అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం నిర్వహించారు. డాక్టర్ గుమ్మా మాట్లాడుతూ మాతృభాషతో పాటు భవిష్యత్ కోసం ఇతర భాషలను కూడా అధ్యయనం చేయాలన్నారు. విశ్రాంత అధ్యాపకరాలు డాక్టర్ కావూరి సత్యవతి భాష ఆవశ్యకతపై ప్రసంగించారు. ఎంబీవీకే సంస్థ బాధ్యులు జిడుగు రవీంద్రనాథ్, పిన్నమనేని మురళీకృష్ణ, సీపీఎం నాయకులు పి.మధు, గుండు నారాయణరావు, రామతీర్థ పాల్గొన్నారు. తొలుత గురజాడ అప్పారావు, గిడుగు రామమూర్తి చిత్రపటాలకు పుష్పాంజలి ఘటించారు.

SHRIRAM Finance

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

నమోదిత కార్యాలయం : శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032

జోనల్ కార్యాలయ చిరునామా : శ్రీరామ్ ఎన్‌క్లేవ్, అన్నపూర్ణ నగర్, 5వ లైన్, ఇన్నర్ రింగ్ రోడ్, గోరంట్ల, గుంటూరు- 522034

డిమాండ్ ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002లోని సెక్షన్ 13 (2) క్రింద డిమాండ్ ప్రకటన

మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో 'శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్' గా పిలువబడేది, ఎన్‌సిఎల్‌టి బెంచ్-II చెన్నై, తేది : 9-11-2022 యొక్క ఉత్తర్వుల ప్రకారం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌లో విలీనమైనది మరియు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడినది) మరియు ఆ తర్వాత (30-11-2022 తేది నాటి కార్పొరేట్ ఫైనాన్స్ మంత్రిత్వశాఖ లేఖ ద్వారా) శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా తిరిగి పేరు పెట్టుటకు ఆమోదం పొందిన మేము కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిష్టర్ కంపెనీ అయి ఉన్నాము. మరియు శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032 వద్ద తన రిజిష్టర్డు ఆఫీసు కలిగి, నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ బ్యాంకింగ్ బిజినెస్‌ను నడుపుటకు ఆర్‌బిఐ వద్ద కూడా రిజిష్టరై ఉన్నాము.

ఋణగ్రహీతలు / సహ ఋణగ్రహీతలు / హామీదార్లు / దిగువ తెలుపబడిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ నుండి ఆర్థిక సహాయాన్ని వినియోగించుకున్నారు. ఆర్థిక సహాయాన్ని వినియోగించుకొన్నప్పటికీ, గడువు తేదీల ప్రకారం వడ్డీ మరియు అసలు మొత్తాలను తిరిగి చెల్లించుటలో అనేక సార్లు ఋణగ్రహీతలు / హామీదార్లు విఫలమైనారని మేము తెలియజేస్తున్నాము. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 క్రింద & సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూలు 3తో చదువబడు సెక్షన్ 13 (2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ అధీకృత అధికారి సదరు ఖాతాను నిరర్థక ఆస్తిగా వర్గీకరించారు. నోటీసుల స్వీకరణ తేది నుండి 60 రోజులలోగా చెల్లింపు తేది వరకు నోటీసులలో తెలిపిన మొత్తంపై కాంట్రాక్చువల్ రేటున తదుపరి వడ్డీతోపాటు నోటీసులలో తెలిపిన మొత్తం మరియు అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, ఛార్జీలు వగైరాలను చెల్లించవల్సిందిగా దిగువ తెలిపిన ఋణగ్రహీతలు / హామీదార్లు / తనఖాదారులను కోరుతూ SARFAESI చట్టం 2002 లోని సెక్షన్ 13 (2) క్రింద ఇందులో తెలిపిన సంబంధిత తేదీలలో డిమాండ్ నోటీసులు జారీచేశారు.

చివరిగా తెలిసిన వారి చిరునామాలోని వారికి జారీ చేయబడిన నోటీసులు అందచేయబడక తిరిగి వచ్చినందున సదరు విషయం గురించి బహిరంగ ప్రకటన రూపంలో వారికి సమాచారం ఇవ్వడమైనది. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు లభించు సమయానికి సంబంధిత చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనలను గమనించవల్సిందిగా ఋణగ్రహీతలకు విజ్ఞప్తి.

క్ర సం.	ఋణగ్రహీత (లు) / సహ-ఋణగ్రహీత (లు) / హామీదారు (లు) పేరు	NPA తేది / ఋణ మొత్తం	డిమాండ్ నోటీసు తేది / బకాయి మొత్తం
1	ఋణ ఖాతా నెం. : CHLPTTF1803280001/JAN-2023 ఋణగ్రహీతలు : 1) చుండి రమేష్, తండ్రి : సాంబశివరావు, డి.నెం. 3-4/1, నండిపూడి గ్రామం, యడ్లపాడు మండలం, గుంటూరు జిల్లా - 522619. 2) జంగా వినాయకరావు, తండ్రి : మంగయ్య, డి.నెం. 1-54గ, జిడ్డు కాలనీ, గంగానమ్మ తల్లి గుడి దగ్గర, చిలకలూరిపేట (పోస్టు) గుంటూరు జిల్లా - 522616	09-12-2018 / Rs. 20,00,000/-	24-01-2023 / ది. 24-01-2023 నాటికి రూ. 54,62,922/- (అక్షరాలా యాభై నాలుగు లక్షల అరవై రెండు వేల తొమ్మిది వందల ఇరవై రెండు రూపాయలు మాత్రమే)
	మీ లోని నెం. 1కి చెందిన ఆస్తి వివరము : గుంటూరు జిల్లా, నర్సరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, చిలకలూరిపేట సబ్ డిస్ట్రిక్ట్, యడ్లపాడు మండలం, నండిపూడి గ్రామ పంచాయితీ ఏరియా, నండిపూడి గ్రామం, డి.నెం. 78/3, డోర్ నెం. 3-4/1 వద్ద 559.11 చ॥గ॥లు లేదా 469.55 చ॥మీ॥ల స్థలము మరియు అందలి ఆర్‌సిసి రూఫ్ గ్రౌండ్ ఫ్లోర్ బిల్డింగ్ అందలి 1011 చ॥అ॥ల విస్తీర్ణంలోని ప్లింత్ ఏరియా మరియు ప్లింత్ ఏరియా 116.25 చ॥అ॥ల విస్తీర్ణంలోని ఏసిసి షీట్ రూఫ్ ఇల్లు. హద్దులు : తూర్పు : అడ్డగిడ వెంకటేశ్వర్లు గారి ఆస్తి - 74 అ॥, దక్షిణం : జిల్లా పరిషత్ స్కూల్ - 68 అ॥, పడమర : పంచాయితీ బజారు - 74 అ॥, ఉత్తరం : పంచాయితీ బజారు - 68 అ॥. పై సరిహద్దుల మధ్య 559.11 చ॥గ॥లు లేదా 469.55 చ॥మీ॥ల విస్తీర్ణంలోని స్థలము మరియు ప్లింత్ ఏరియా 1011 చ॥అ॥లతో ఒక ఆర్‌సిసి రూఫ్ గ్రౌండ్ ఫ్లోర్ బిల్డింగ్ మరియు 116.25 చ॥అ॥ల విస్తీర్ణంలోని ఏసిసి షీట్ రూఫ్ ఇల్లు మాత్రమే. (డాక్యుమెంట్ నెం. 8593/2015, ఎస్.ఆర్.ఓ. చిలకలూరిపేట)		
2	ఋణ ఖాతా నెం. : GNTR4TF1806270001/NOV-2022 ఋణగ్రహీతలు : 1) మాజేటి కళ్యాణ్‌కుమార్, తండ్రి : పాండు రంగారావు, డి.నెం. 24-13-1, 2వ లైన్, నల్లచెరువు, మహావీర్ కాలేజీ ఎదురుగా, గుంటూరు - 522003. 2) మాజేటి షర్మిల, భర్త : కళ్యాణ్‌కుమార్, డి.నెం. 24-13-1, 2వ లైన్, నల్లచెరువు, మహావీర్ కాలేజీ ఎదురుగా, గుంటూరు - 522003. 3) సొలశ రంగారావు, తండ్రి : వెంకటరామ బ్రహ్మయ్య, డి.నెం. 24-14-423/2, నల్లచెరువు, గుంటూరు - 522003	31-03-2021 / Rs. 25,00,000/-	24-01-2023 / ది. 24-01-2023 నాటికి రూ. 49,21,370/- (అక్షరాలా నలభై తొమ్మిది లక్షల ఇరవై ఒక్క వేయి మూడు వందల డెబ్బై రూపాయలు మాత్రమే)
	మీ లోని నెం. 2కి చెందిన ఆస్తి వివరము : ఐటమ్ నెం. 1: గుంటూరు జిల్లా, కొరిటెపాడు సబ్ డిస్ట్రిక్ట్, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, గోరంట్ల గ్రామం, డి.నెం. 260 వద్ద ఎకరా 6.62 సెంట్లు అందలి ఎకార 0.83 సెంట్లు డి.నెం. 259/ఏ వద్ద ఎకరా 6.82 సెంట్లు అందలి ఎకార 0.62 సెంట్లు మరియు డి.నెం. 259/బి వద్ద ఎకరా 7.28 సెంట్లు అందలి ఎకరా 0.28 సెంట్లు ఈ మూడు ఆస్తులు కలిపి మొత్తం ఎకరా 1.73 సెంట్ల విస్తీర్ణంలోని భూమిని విభజించి ఉడా లేఅవుట్ ఇంటి ప్లాట్లుగా మార్చగా అందలి ప్లాట్ నెం. 524-బి కి చెందిన 202 చ॥గ॥లు లేదా 168.89 చ॥మీ॥ల విస్తీర్ణంలోని ఖాళీ ఇంటి స్థలము. హద్దులు : తూర్పు : ప్లాట్ నెం. 525 చెందిన స్థలము - 28.4 అ॥, దక్షిణం : ప్లాట్ నెం. 543 చెందిన స్థలము - 64 అ॥, పడమర : 60 అ॥ వెడల్పు గల రోడ్డు - 28.4 అ॥, [illegible]		
3	ఋణ ఖాతా నెం. : GNTR4TF1803260003/JAN-2023 [illegible]	08-10-2019 / Rs. 20,00,000/-	24-01-2023 / ది. 24-01-2023 నాటికి రూ. 46,34,282/- [illegible]
4	ఋణ ఖాతా నెం. : RPLL1TF2103130004/JAN-2023 [illegible]	08-06-2022 / Rs. 25,00,000/-	24-01-2023 / ది. 24-01-2023 నాటికి రూ. 38,38,953/- [illegible]
5	ఋణ ఖాతా నెం. : VNKN3TF1307290006/JAN-2023 ఋణగ్రహీతలు : 1) పి. మురళి, తండ్రి : శివ నాగేశ్వరరావు, అర్/ఓ. డి.నెం. 30-393, ఎ.బి.యం. కాంపౌండ్, వినుకొండ, గుంటూరు జిల్లా - 522 647. 2) టి. అశోక్ వర్ధన్ రెడ్డి, తండ్రి : టి. వెంకటేశ్వరరెడ్డి, అర్/ఓ. డి.నెం. 29-688, కొత్తపేట, వినుకొండ, గుంటూరు జిల్లా - 522 647	14-03-2016 / Rs. 25,00,000/-	24-01-2023 / ది. 24-01-2023 నాటికి రూ. 10,19,215/- (అక్షరాలా పది లక్షల పంథొమ్మిది వేల రెండువందల పదిహేను రూపాయలు మాత్రమే)
	మీ లోని నెం. 1కి చెందిన ఆస్తి వివరము : గుంటూరు జిల్లా, నర్సరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, వినుకొండ సబ్ డిస్ట్రిక్ట్, వినుకొండ మున్సిపల్ ఏరియా, వినుకొండ సర్వే నెం. 395, ఎదుటి డోర్ నెం. 30-392, ప్లాట్ నెం. 47 మరియు 62 వద్ద 387.2 చ॥గ॥లు లేదా 323.737 చ॥మీ॥ల విస్తీర్ణంలోని ఖాళీ స్థలము. [illegible]		
6	ఋణ ఖాతా నెం. : VNKN3TF1412270001/JAN-2023 [illegible]	14-03-2016 / Rs. 20,00,000/-	24-01-2023 / ది. 24-01-2023 నాటికి రూ. 65,32,493/- [illegible]
7	ఋణ ఖాతా నెం. : GNTR4TF1609270001/JAN-2023 [illegible]	10-03-2018 / Rs. 20,00,000/-	24-01-2023 / ది. 24-01-2023 నాటికి రూ. 69,06,532/- [illegible]
8	ఋణ ఖాతా నెం. : GUNBRTF1401240001/JAN-2023 [illegible]	13-10-2018 / Rs. 20,00,000/-	24-01-2023 / ది. 24-01-2023 నాటికి రూ. 14,47,783/- [illegible]
9	ఋణ ఖాతా నెం. : TENALTF1207310025/JAN-2023 [illegible]	15-03-2017 / Rs. 20,00,000/-	24-01-2023 / ది. 24-01-2023 నాటికి రూ. 18,08,005/- [illegible]
10	ఋణ ఖాతా నెం. : GNTR4TF2103240007/JAN-2023 [illegible]	09-07-2022 / Rs. 20,00,000/-	24-01-2023 / ది. 24-01-2023 నాటికి రూ. 30,67,676/- [illegible]
11	ఋణ ఖాతా నెం. : CHLPTTF2108280004/JAN-2023 [illegible] ... నెం. బి-2, సాయి విశిష్ట రెసిడెన్సీ, సంతపేట, 4వ లైన్, మీ సేవ ఎదురు, ఒంగోలు టౌన్, ప్రకాశం జిల్లా - 523001	09-07-2022 / Rs. 25,00,000/-	24-01-2023 / ది. 24-01-2023 నాటికి రూ. 43,44,598/- [illegible] మాత్రమే)
	మీ లోని నెం. 1కి చెందిన ఆస్తి వివరము : ప్రకాశం జిల్లా, మార్టూరు రిజిస్ట్రేషన్ జిల్లా, అద్దంకి సబ్ జిల్లా, అద్దంకి మండలం, అద్దంకి గ్రామ పంచాయితీ ఏరియా, ఉత్తర అద్దంకి గ్రామం, సర్వే నెం. 1086, దర్శి డి.నెం. 15-244, దర్శి రోడ్డుకి దక్షిణం వైపున 200 చ॥గ॥ ఆస్తి అందులో రోడ్డు వెడల్పు క్రింద పోగా మిగిలిన ఆస్తి 158 1/4 చ॥గ॥లు లేదా 132.93 చ॥మీ॥ల విస్తీర్ణంలోని ఖాళీ స్థలము. హద్దులు : తూర్పు : [illegible] గారి స్థలము - 115 అ॥, దక్షిణం : [illegible] గారి స్థలము - 11.2 అ॥, పడమర : [illegible] గారి ఆస్తి - 115 అ॥, ఉత్తరం : అద్దంకి నుండి దర్శి వెళ్ళు రోడ్డు - 13.6 అ॥. పై సరిహద్దుల మధ్య 158 1/4 చ॥గ॥లు లేదా 132.93 చ॥మీ॥ల విస్తీర్ణంలోని ఖాళీ స్థలము మాత్రమే (డాక్యుమెంట్ నెం. 3529/2009, ఎస్.ఆర్.ఓ. అద్దంకి)		

పైన చెప్పబడిన పరిస్థితుల దృష్ట్యా, ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 60 రోజులలోగా భవిష్యత్ వడ్డీ మరియు వర్తించు ఛార్జీలతోపాటు పైన తెలిపిన విధంగా బకాయి మొత్తాలను చెల్లించవల్సిందిగా పైన తెలిపిన ఋణగ్రహీతలు, సహ ఋణగ్రహీతలు మరియు /లేదా వారి హామీదారుల (వర్తించినచోట) కు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది. లేనిచో, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002లోని సెక్షన్ 13 (4) క్రింద మరియు ఇందులో వర్తించు నిబంధనల క్రింద ఋణగ్రహీతలు మరియు తనఖా ఋణగ్రస్తుల యొక్క సెక్యూర్డ్ ఆస్తులు స్వాధీనత చేపట్టుటతో కలుపుకొని సెక్యూర్డ్ ఆసెట్స్ మీద ఈ నోటీసు తేది నుండి 60 రోజుల అనంతరం తదుపరి చర్యలు చేపట్టబడును. సదరు చట్టంలోని సెక్షన్ 13 (13) క్రింద, సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క ముందస్తు వ్రాత పూర్వక సమ్మతి లేకుండా నోటీసులో తెలిపిన అతని సెక్యూర్డ్ ఆస్సెట్స్‌ను అమ్మకం, లీజు లేదా మరేదేని రూపంలో ఏ ఋణగ్రహీతా బదిలీ చేయరాదని గమనించగలరు.

తేది : 21-02-2023, ప్రదేశం : గుంటూరు — సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్.

సాక్షి గుంటూరు

బుధవారం । 22 । ఫిబ్రవరి । 2023



నిబంధనలు తప్పక పాటించాలి

గుంటూరు వెస్ట్: ప్రైవేట్ అన్ఎయిడెడ్ జూనియర్ కళాశాలలు అనుమతులకు ప్రభుత్వ మార్గదర్శకాలను తప్పక పాటించాలని కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి స్పష్టం చేశారు.



వెండి వస్తువుల బహూకరణ

నరసరావుపేట రూరల్: కోటప్పకొండ త్రికోటేశ్వరస్వామికి నెల్లూరుకు చెందిన భక్తులు రూ.4,54,741 విలువైన 6.272 కిలోల బరువుగల వెండి వస్తువులను బహూకరించారు.



కొత్త ఓటర్లకు త్వరలో కార్డులు

గుంటూరు వెస్ట్: జిల్లాలో కొత్తగా ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకున్న వారికి త్వరలోనే గుర్తింపు కార్డులు అందించనున్నట్లు జిల్లా కలెక్టర్ కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది.

న్యూస్‌రీల్

ముగిసిన అమరేశ్వరుడి బ్రహ్మోత్సవాలు



అమరావతి: ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన అమరావతిలో వేంచేసిఉన్న బాలచాముండికా సమేత అమరేశ్వరస్వామి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు మంగళవారం పూర్ణాహుతితో ముగిశాయి. తొలుత స్వామివారికి చూర్ణోత్సవ కార్యక్రమంలో భాగంగా ఉత్సవ మూర్తులకు స్నపన చేసి నూతన వస్త్రాలంకరణ చేశారు. అనంతరం స్వామికి వైభవంగా వసంతోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ స్థానాచార్యుడు కౌశిక చంద్రశేఖరశర్మ మాట్లాడుతూ పూర్ణాహుతి బ్రహ్మోత్సవాలు ముగిశాయన్నారు. రాత్రి 10 గంటలకు నిర్వహించే ధ్వజారోహణ కార్యక్రమంతో స్వామి వారి ఏకాంత సేవా మహోత్సవాలు ప్రారంభమవుతాయని తెలిపారు. ఈ సందర్భంగా వసంతోత్సవం అనంతరం స్వామివారిని పల్లకిలో గ్రామోత్సవం నిర్వహించారు.

ఆక్రమణల నుంచి చెరువులకు విముక్తి

లోకాయుక్తకు నివేదించిన ఇరిగేషన్, పీఆర్ శాఖలు

కర్నూలు(సెంట్రల్): గుంటూరు జిల్లాలో కబ్జాకు గురైన పలు చెరువుల భూములను ఆక్రమణల నుంచి విముక్తి కల్పించామని పంచాయతీరాజ్, మైనర్ ఇరిగేషన్ శాఖలు లోకాయుక్తకు నివేదిక సమర్పించాయి. ఆయా చెరువులను జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పునరుద్ధరించి సమీపంలోని రైతుల పొలాలకు నీటిని విడుదల చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని, కొన్నింటిలో జలశక్తి అభియాన్ పథకం ద్వారా నీటి నిల్వలు పెంపొందించేందుకు చర్యలు చేపట్టామని చైర్మన్ జస్టిస్ పి.లక్ష్మణ్‌రెడ్డికి వివరించడంతో విచారణను ముగించారు.

సకాలంలో లక్ష్యాలను పూర్తిచేయండి

జిల్లా జాయింట్ కలెక్టర్ ఎ.శ్యామ్‌ప్రసాద్



నరసరావుపేట: పల్నాడు జిల్లాలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కార్యక్రమాలను సకాలంలో పూర్తిచేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎ.శ్యామ్‌ప్రసాద్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి జిల్లా రెవెన్యూ డివిజన్ అధికారులు, 28 మండలాల తహసీల్దార్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రభుత్వ కార్యక్రమాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రధానంగా జగనన్న శాశ్వత భూహక్కు, భూరక్ష పథకం అమలు తీరును అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి డి.వినాయకం, పులిచింతల స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వసంత బాబు, సర్వే శాఖ ఏడీ నాగేశ్వర్, కలెక్టరేట్ ఏఓ అనిల్‌కుమార్, ఎస్‌ఓలు కుటుంబరావు, యశోద పాల్గొన్నారు.

ఘనంగా తెలుగు భాషా దినోత్సవం



భవానీపురం(విజయవాడపశ్చిమ): అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని తొలి తెలుగు దివ్వె(తెలుగు మూలాల అధ్యయన సంఘం) సహకారంతో ఏపీ అధికార భాషా సంఘం, తెలుగు, సంస్కృత అకాడమీ ఏపీ ఆధ్వర్యంలో మంగళవారం వేడుకలు ఘనంగా జరిగాయి. విజయవాడ భవానీ ద్వీపంలోని యాంఫీ థియేటర్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా అధికార భాషా సంఘం అధ్యక్షుడు విజయబాబు, తెలుగు, సంస్కృత అకాడమీ అధ్యక్షురాలు నందమూరి లక్ష్మీపార్వతి హాజరయ్యారు. తొలుత తొలి తెలుగు శాసనకర్త ఎరికల్ ముత్తురాజు ధనుంజయుడి చిత్రపటానికి నివాళులర్పించారు.

విగ్రహ ఏర్పాటుకు కృషి..

విజయబాబు మాట్లాడుతూ తొలి తెలుగు శాసనకర్త గురించి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళతానని తెలిపారు. చారిత్రక పరిశోధకులు, రచయితలకు ముఖ్యఅతిథుల చేతుల మీదుగా సన్మానం జరిగింది.

క్రికెట్ సంబరం ప్రారంభం

- ఉత్సాహంగా మొదలైన ఎస్‌పీఎల్ రీజనల్ క్రికెట్ పోటీలు
- తొలి రోజు ఆరు జట్ల మధ్య రసవత్తర పోరు



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న వైస్ చాన్సలర్ నాగభూషణం, రిజిస్ట్రార్ డాక్టర్ రఘునాథన్

చేబ్రోలు: సాక్షి ప్రీమియర్ లీగ్ (ఎస్‌పీఎల్) రీజనల్ స్థాయి జూనియర్స్, సీనియర్ పురుషుల క్రికెట్ పోటీలు గుంటూరు జిల్లా చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్ యూనివర్సిటీలో మంగళవారం ఉత్సాహభరిత వాతావరణంలో ప్రారంభమయ్యాయి. మొదటి రోజు జరిగిన మూడు మ్యాచ్‌లలో ఆరు జట్ల మధ్య పోరు రసవత్తరంగా సాగింది. మొదటిరోజు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విజ్ఞాన్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పి.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పి.నాగభూషణ్ మాట్లాడుతూ విద్యార్థులు ఎప్పుడు కూడా ఆలోచనలకు బ్రేక్ ఇవ్వకూడదని సూచించారు. ప్రతి విద్యార్థి జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలనే దృఢ సంకల్పంతో ముందుకెళ్లాలన్నారు. ఆటల్లో గెలుపోటములు సహజమని చెప్పారు. విజయాన్ని, ఓటమిని సరిసమానంగా తీసుకోవాలన్నారు. ప్రతి విద్యార్థి ఆరోగ్యంగా ఉండాలంటే ఏదో ఒక క్రీడపై మక్కువ పెంచుకోవాలని పిలుపునిచ్చారు. విద్యార్థులందరూ క్రీడా స్ఫూర్తితో మెలగాలని సూచించారు. క్రీడాకారులతో పరిచయ కార్యక్రమాల అనంతరం టాస్ వేసి పోటీలను ప్రారంభించారు. ఈ మ్యాచ్‌లను గుంటూరు జిల్లా సాక్షి బ్రాంచ్ మేనేజర్ టి.గోపి పర్యవేక్షించారు.

నేటి మ్యాచ్‌లు

- జూనియర్స్ విభాగంలో ఏలూరు సీఆర్ రెడ్డి పాలిటెక్నిక్ కళాశాల వర్సస్ గుంటూరు కళ్లం హరనాథరెడ్డి కళాశాల
- రీజనల్ సీనియర్స్ ఫైనల్ మ్యాచ్ నెల్లూరు ఎన్‌బీకేఆర్ వర్సస్ ఏలూరు సీఆర్ రెడ్డి ఇంజినీరింగ్ కళాశాల
- రీజనల్ జూనియర్స్ ఫైనల్ మ్యాచ్ మొదటి మ్యాచ్ విజేత వర్సస్ ఎన్ఆర్ఐ జూనియర్ కళాశాల జట్ల మధ్య

మొదటి మ్యాచ్‌లో కళ్లం బోణి..



గెలుపొందిన కళ్లం హరనాథరెడ్డి కళాశాల (గుంటూరు) జట్టు



మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ నందు

జూనియర్స్ విభాగంలో మొదటి మ్యాచ్ ఒంగోలు పేస్ డిప్లమో కాలేజీ, గుంటూరు కళ్లం హరనాథరెడ్డి కాలేజీ జట్ల మధ్య జరిగింది. కళ్లం హరనాథరెడ్డి కళాశాల జట్టు టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది. మొదట బ్యాటింగ్ చేసిన ఒంగోలు పేస్ డిప్లమో కాలేజ్ నిర్ణీత 10 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 70 పరుగులు చేసింది. కళ్లం హరనాథరెడ్డి కాలేజ్ బౌలర్ అవినాష్ 2 వికెట్లతో రాణించారు. అనంతరం 71 పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన కళ్లం హరనాథరెడ్డి కాలేజ్ 9.2 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 72 పరుగులు చేసి ఘన విజయం సాధించింది. మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్‌గా నందు ఎంపికయ్యారు. నందు బ్యాటింగ్‌లో 21 (3 ఫోర్లు, 1 సిక్స్) పరుగులతో రాణించారు. బౌలర్లలో ఎంఎస్ బాలాజీ 2 వికెట్లతో సత్తా చాటారు.

ఉత్కంఠ పోరులో ఎన్ఆర్ఐ విజయకేతనం

ఎస్‌పీఎల్ జూనియర్స్ రీజనల్ రెండో మ్యాచ్‌లో ఉమ్మడి కృష్ణా ఎన్ఆర్ఐ జూనియర్ కాలేజ్, నెల్లూరు వివేకానంద జూనియర్ కాలేజ్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్ ఉత్కంఠగా సాగింది. మ్యాచ్ నువ్వా.. నేనా అన్నట్లు నడిచింది. మొదట టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ఎన్ఆర్ఐ జూనియర్ కళాశాల జట్టు నిర్ణీత 10 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 61 పరుగులు చేసింది. బ్యాట్స్‌మెన్ ఇక్బాన్ సింగ్ 19 పరుగులు, ఎం.రూపేష్ 17 పరుగులతో రాణించారు. బౌలర్లలో ఎస్‌కే వారీషా రెండు వికెట్లు తీశారు. అనంతరం 62 పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన వివేకానంద జూనియర్ కళాశాల జట్టు 9.5 ఓవర్లలో 50 పరుగులకు ఆలౌటై 11 పరుగుల తేడాతో ఓటమి చెందింది. ఎన్ఆర్ఐ బౌలర్ ఎస్‌కే జాఫర్ 4 వికెట్లతో రాణించి మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్‌గా నిలిచారు.



జయకేతనం ఎగురవేసిన ఎన్నారై కళాశాల (విజయవాడ) జట్టు



మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ జాషువా

సీఆర్‌రెడ్డి ఘన విజయం



గెలుపొందిన సీఆర్‌రెడ్డి కళాశాల (ఏలూరు) జట్టు



మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ నిఖిల్

ఎస్‌పీఎల్ సీనియర్స్ రీజనల్ మొదటి మ్యాచ్‌లో ఏలూరులోని సీఆర్ రెడ్డి, ఒంగోలులోని పేస్ ఇంజినీరింగ్ కళాశాల జట్ల మధ్య జరిగిన మ్యాచ్ ఏకపక్షంగా సాగింది. టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసిన ఏలూరు సీఆర్‌రెడ్డి కళాశాల జట్టు నిర్ణీత 10 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 69 పరుగులు చేసింది. సీఆర్‌రెడ్డి బ్యాట్స్‌మెన్‌లలో వి.గగన్ కుమార్ 20 పరుగులు, కె.నాగవెంకట్ 20 పరుగులతో రాణించారు. పేస్ ఇంజినీరింగ్ కళాశాల జట్టు బౌలర్లలో కె.సాయి కుమార్ 2 వికెట్లతో సత్తా చాటారు. అనంతరం 70 పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన పేస్ ఇంజినీరింగ్ కళాశాల జట్టు 8.5 ఓవర్లలో 27 పరుగులకు ఆలౌటై 43 పరుగుల తేడాతో ఓటమి పాలైంది. సీఆర్‌రెడ్డి బౌలర్లలో ఎ.నిఖిల్ 4 వికెట్లతో రాణించి మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్‌గా నిలిచారు.

జిల్లాలో సూక్ష్మ, చిన్నతరహా పరిశ్రమల ఏర్పాటుకు అవకాశం

పల్నాడు జిల్లా కలెక్టర్ శివశంకర్



నరసరావుపేట: పల్నాడు జిల్లాలో ఆసక్తి కలిగినవారి నుంచి సూక్ష్మ, చిన్నతరహా పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేసుకునేందుకు అవకాశం కల్పిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ పేర్కొన్నారు. కలెక్టరేట్‌లో మంగళవారం సాయంత్రం పరిశ్రమల ఏర్పాటుకు సంబంధించిన అంశాలపై అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్‌ల ఏర్పాటుపై పూర్తిస్థాయి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. వ్యక్తిగతంగా ఆసక్తి కలిగిన వారు నేరుగా కానీ వ్యవసాయ, ఉద్యాన శాఖల అధికారులు, డీఆర్‌డీఏ ప్రాజెక్ట్ అధికారులు, మెప్మా, లీడ్ బ్యాంకు అధికారులను సంప్రదించాలని సూచించారు. పద్దెనిమిదేళ్ల వయసు నిండిన యువతీ, యువకుల నుంచి 50 ఏళ్ల వయస్సువారు అర్హులన్నారు. వ్యక్తిగతంగా పీఎంఎఫ్ఎంఈ పథకం ద్వారా లబ్ధి పొందాలనుకునేవారు కనీసం ఎనిమిదవ తరగతి వరకు చదువుకొని ఉండాలని పేర్కొన్నారు. పూర్తి వివరాల కోసం పల్నాడు జిల్లా డీఆర్‌పీ సల్మా (నరసరావుపేట) ఫోన్ నంబరు : 91548 51987, పీఎఫ్ఎంఎఫ్ అధికారిణి నీరజ (వినుకొండ) ఫోన్ నంబరు : 91548 51986 ద్వారా తెలుసుకోవచ్చని తెలిపారు.

ఉగాదికి 7,432 గృహాలు పూర్తిచేయాలి

నరసరావుపేట: ఉగాది నాటికి జిల్లాలోని జగనన్న కాలనీల్లో నిర్దేశించిన 7,432 గృహాలను పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో జగనన్న కాలనీలపై సమీక్ష నిర్వహించారు. లేఅవుట్లలో కావాల్సిన మౌలిక సదుపాయాల ఏర్పాటుకు ఆయా శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లా గృహ నిర్మాణశాఖ పీడీ వేణుగోపాలరావు, డీఆర్‌డీఏ పీడీ బాలూనాయక్, పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) డైరెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

క్షయపై పోరు.. నిక్షయమిత్ర తోడు!

- నిక్షయమిత్రతో క్షయ రోగులకు సాయం
- నెలనెలా ప్రభుత్వం ఇచ్చే మందులతో పాటు పౌష్టికాహారం పంపిణీ
- రూ.700 విలువచేసే పౌష్టికాహారం
- 1,741 మంది రోగులకు అందుతున్న సహాయం
- మరింత మందికి సహాయపడేలా ప్రణాళికలు



క్షయరోగికి నిక్షయమిత్ర ఆహార కిట్‌ను అందజేస్తున్న జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి

సాక్షి, నరసరావుపేట: క్షయ వ్యాధితో దేశంలో సుమారు 26 లక్షల మంది బాధపడుతున్నట్లు అధికారుల అంచనా. వీరిలో ప్రతి ఏటా నాలుగు లక్షల మంది మరణిస్తున్నారు. మరణిస్తున్న వారిలో అధిక సంఖ్యలో పేదరికంలో ఉన్నవారు ఉంటున్నారు. మందులతో పాటు సరైన పోషకాహారం అందకపోవడం వల్ల వ్యాధి తీవ్రత పెరిగి చనిపోతున్నట్లు తెలుస్తోంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు టీబీ రోగులకు ఉచితంగా వైద్య పరీక్షలు, మందులను అందజేస్తున్నారు. దీనికితోడు పౌష్టికాహారం అందించేందుకు నిక్షయ మిత్ర కమిటీ పేరిట ఓ కమిటీని ఏర్పాటు చేశారు. దీనిద్వారా దాతల సహాయంతో రోగులకు అవసరమైన ఆహార పదార్థాలను అందజేస్తారు. పల్నాడు జిల్లాలో ఈ కమిటీ తన పనిని ప్రారంభించింది. జిల్లాలో 1,741 మంది రోగులకు పౌష్టికాహార కిట్లను పంపిణీ చేస్తోంది.

ప్రజాప్రతినిధుల నుంచి చిన్న ఉద్యోగుల వరకు..

నిక్షయమిత్ర ద్వారా దాతలు రోగులను తమ శక్తికి తగ్గట్టుగా దత్తత తీసుకొని, వారికి అవసరమైన సరుకులను అందజేస్తారు. ప్రస్తుతం జిల్లాలో 1,243 మంది దాతలు ముందుకు వచ్చారు. ప్రజాప్రతినిధులు మొదలు జిల్లా కలెక్టర్, జేసీ, జిల్లా అధికారులు మొదలు గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది వరకు ఉన్నారు. వీరు ఒక్కో రోగికి నెలకు రూ.700 నగదు కమిటీకి అందజేస్తే, వారు అవసరమైన సరుకులు కొని ప్యాక్ చేసి పంపిణీ చేస్తారు. నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు 100 మందికి, మంత్రి అంబటి రాంబాబు, ఎమ్మెల్యేలు గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, నంబూరు శంకరరావు, కాసు మహేష్‌రెడ్డి 50 మంది చొప్పున రోగులను దత్తత తీసుకున్నారు. కలెక్టర్ శివశంకర్ లోతేటి తనవంతుగా 10 మంది రోగులను దత్తత తీసుకున్నారు. స్వచ్ఛంద సంస్థలు, రైస్ మిల్లర్ అసోసియేషన్లు దాతల జాబితాలో ఉన్నాయి.

ఎనిమిది రకాల వస్తువులు పంపిణీ..

నిక్షయ మిత్ర కమిటీ ద్వారా సుమారు రూ.700 విలువ చేసే ఆహార పదార్థాల కిట్‌ను కమిటీ ఆధ్వర్యంలో కొనుగోలు చేసి ఆయా మండల అధికారుల ద్వారా నెలనెలా టీబీ రోగికి అందజేస్తారు. ఈ ఆహార కిట్‌లో మూడు కిలోల బియ్యం, పప్పులు కిలో, శనగ నూనె లీటర్, గోధుమ పిండి కిలో, పెసలు పావుకిలో, పామాయిల్ అర కిలో, రాగి పిండి కిలో, డ్రైఫ్రూట్స్ మొదలైన ఎనిమిది రకాల పోషకాహార పదార్థాలను అందజేస్తున్నారు.

మందులతో పాటు పౌష్టికాహారం అందాలనే



ప్రభుత్వం టీబీ రోగులకు అవసరమైన అన్ని రకాల మందులను అందజేస్తోంది. వీటితో పాటు వారికి బలమైన పౌష్టికాహారం అందితే, వ్యాధి నిరోధక శక్తి పెరిగి టీబీ నుంచి బయటపడవచ్చు. ఈ ఉద్దేశంతో నిక్షయమిత్ర ద్వారా క్షయ రోగులకు అవసరమైన ఆహార పదార్థాల కిట్‌ను అందజేస్తున్నాం. మరింత మంది దాతలు ముందుకు రావాలి. ఎక్కువ మందికి సహాయం చేసేలా కృషి చేస్తాం.

– శివశంకర్ లోతేటి, కలెక్టర్, పల్నాడు జిల్లా

చాలా సంతోషంగా ఉంది

రోజువారీ కూలి పనులు చేసుకునే నాకు ఏడాది కిందట టీబీ సోకిందని తెలిసింది. అప్పటి నుంచి ప్రభుత్వ అందజేస్తున్న మందులు వాడుతున్నాను. పౌష్టికాహారం తీసుకోవాలని వైద్యుల సూచిస్తున్నారు. సంపాదన మొత్తం ఇంటి ఖర్చులకు, పిల్లలకు సరిపోతుండటంతో బలమైన తిండి తినలేని పరిస్థితి. ఇటువంటి సమయంలో నిక్షయమిత్ర కమిటీ ద్వారా ఎనిమిది రకాల ఆహార పదార్థాల కిట్‌ను అందజేస్తున్నారు. ఎంతో సంతోషంగా ఉంది.

– ఓ టీబీ రోగి, నరసరావుపేట పట్టణం

నిర్వహణకు కట్టుబడి

- పాఠశాలల నిర్వహణ నిధులు విడుదల చేసిన ప్రభుత్వం
- ఉమ్మడి గుంటూరు జిల్లాలో 3,872 స్కూళ్లకు రూ.2.23కోట్లు
- సత్వరమే పాఠశాలల ఖాతాలకు జమ చేయాలని ఉత్తర్వులు

జిల్లాల వారీగా పాఠశాలలు, విడుదల చేసిన నిధులు..


గుంటూరు జిల్లా : 984 పాఠశాలలకు రూ.57.66 లక్షలు	
పల్నాడు: 1,536 పాఠశాలలకు రూ.98.71 లక్షలు	
బాపట్ల: 1,352 పాఠశాలలకు రూ.67.53 లక్షలు	



గుంటూరులోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల (ఫైల్)

గుంటూరు ఎడ్యుకేషన్: పాఠశాలల వార్షిక నిర్వహణ నిధులను ప్రభుత్వం విడుదల చేసింది. 2022–23 విద్యాసంవత్సరానికి సంబంధించి ప్రభుత్వ పాఠశాలల నిర్వహణకు అవసరమైన నిధులను విడతల వారీగా క్రమం తప్పకుండా విడుదల చేస్తున్న ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా జిల్లాల వారీగా నిధులు విడుదల చేస్తూ ఉత్తర్వులు విడుదల చేసింది. ఇందులో భాగంగా గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాల పరిధిలోని 3,872 పాఠశాలలకు రూ.2.23 కోట్లను విడుదల చేసింది. పాఠశాలల్లో విద్యుత్ బిల్లులు, తాగునీరు, రిజిస్టర్ల నిర్వహణ, కంప్యూటర్ మెయింటెనెన్స్, మైనర్ రిపేర్లు వంటి పనులకు వినియోగించుకునే విధంగా ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల వారీగా విద్యార్థుల సంఖ్య ఆధారంగా రెండో విడతలో నిధులను విడుదల చేస్తూ సమగ్రశిక్ష రాష్ట్ర ప్రాజెక్టు డైరెక్టర్ ఎస్.సురేష్‌కుమార్ సోమవారం ఉత్తర్వులు విడుదల చేశారు.

నేడు చైల్డ్ ఫ్రెండ్లీ కోర్టు ప్రారంభం



ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న 11వ అదనపు జిల్లా జడ్జి సి.మాలతి, పలువురు న్యాయమూర్తులు

తెనాలి: తెనాలిలోని కొత్తపేటలో ఉన్న కోర్టుల భవన సముదాయంలో నూతనంగా నిర్మించిన ప్రత్యేక కోర్టు బుధవారం ప్రారంభం కానుంది. 'చైల్డ్ ఫ్రెండ్లీ కోర్టు' (స్పెషల్ కోర్ట్ ఫర్ ది అఫెన్సెస్ అండర్ పోక్సో యాక్ట్ ఎట్ తెనాలి)ను ఉదయం 8.30 గంటలకు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి, గుంటూరు జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి జస్టిస్ యు.దుర్గాప్రసాద్ ప్రారంభించనున్నారు. హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ బి.కృష్ణమోహన్, జస్టిస్ నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు, జస్టిస్ వడ్డిబోయిన సుజాత, జస్టిస్ వెంకట జ్యోతిర్మయి ప్రతాప ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు. జిల్లా జడ్జి వైవీఎస్‌బీజీ పార్థసారథి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మందలపు వేణుగోపాలరావు స్వాగతం పలుకుతారు. ప్రారంభోత్సవ ఏర్పాట్లను బుధవారం సాయంత్రం తెనాలిలోని 11వ అదనపు జిల్లా జడ్జి సి.మాలతి ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి టి.రామచంద్రుడు, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి షేక్ అబ్దుల్ షరీఫ్, ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ రహంతుల్లాతో సమావేశమై పర్యవేక్షించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మందలపు వేణుగోపాలరావు, న్యాయవాదులు కామినేని చిన్నా, హరిదాసు గౌరీశంకర్, అనిల్‌కుమార్, పట్టణ సీఐలు కె.చంద్రశేఖర్, ఎస్.వెంకట్రావు, యు.శ్రీనివాసులు, రూరల్ సీఐ కె.శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ, బీసీలకు న్యాయం చేసింది సీఎం జగనే

ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి

వెల్దుర్తి: సామాజిక న్యాయ సాధన కోసం తొలి అడుగే బలంగా వేసి బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు 14 మందికి ఎమ్మెల్సీ హోదా కల్పించిన ఒకే ఒక్క ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం పీఆర్కే తన క్యాంపు కార్యాలయంలో సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. పీఆర్కే మాట్లాడుతూ చట్టసభల్లో ఎప్పుడూ అడుగుపెట్టని సామాజిక వర్గాలకు కూడా ప్రాతినిధ్య అవకాశం కల్పించడం సంతోషకరమన్నారు. గత ప్రభుత్వం బీసీలకు అన్యాయం చేసిందన్నారు. జగన్ సీఎంగా బాధ్యతలు చేపట్టిన తరువాత రాజ్యసభకు 8 మందిలో నలుగురు బీసీలకే కేటాయించారన్నారు. మంత్రివర్గంలో 11 మందికి అవకాశం కల్పించారని తెలిపారు.ముందుగా సీఎం జగన్ చిత్రపటానికి వివిధ సామాజిక వర్గాల ప్రతినిధులతో కలిసి క్షీరాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో మాచర్ల మున్సిపల్ చైర్మన్ బోయ రఘురామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జగన్ ప్రతి అడుగులో
అంబేడ్కర్ భావజాలం

- మంత్రి మేరుగ నాగార్జున, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి
- అంబేడ్కర్ భవన్ ఆధునికీకరణపై దళిత సంఘాల నేతలతో భేటీ
- పునరుద్ధరించి పూర్వవైభవం తెస్తామని వెల్లడి



మంత్రి మేరుగ నాగార్జున, ఎమ్మెల్సీ అప్పిరెడ్డితో దళిత సంఘాల నాయకులు

నెహ్రూనగర్(గుంటూరు): రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ప్రతి అడుగులో అంబేడ్కర్ భావజాలం ప్రస్ఫుటంగా కనిపిస్తోందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ మేరుగ నాగార్జున, శాసన మండలి సభ్యుడు లేళ్ల అప్పిరెడ్డి స్పష్టం చేశారు. గుంటూరు నగరంలోని అంబేడ్కర్ భవనాన్ని అత్యంత ఆధునికంగా తీర్చిదిద్ది, పూర్వవైభవం తీసుకువచ్చే దిశగా సంబంధిత అధికారులతో చర్చించినట్లు వెల్లడించారు. అంబేడ్కర్ భవన్‌ను ఆధునికీకరించాలని పలు దళిత, బహుజన సంఘాల నేతలు మంత్రి మేరుగ నాగార్జున, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డిని కోరారు. ఈ మేరకు బృందావన్‌గార్డెన్స్‌లోని ఎమ్మెల్సీ క్యాంపు కార్యాలయంలో మంగళవారం వారిరువురితో దళిత సంఘాల నేతలు భేటీ అయ్యారు. అనంతరం మంత్రి మేరుగ నాగార్జున, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ గతంలో గుంటూరు నగరంలో బడుగు, బలహీనవర్గాల గొంతుకగా భాసిల్లిన చరిత్ర అంబేడ్కర్ భవన్ సొంతమని పేర్కొన్నారు. అంబేడ్కర్ భవన్ శిథిలావస్థకు చేరడం పట్ల వారు విచారం వ్యక్తం చేశారు. యుద్ధప్రాతిపదికన పునర్నిర్మాణ పనులు చేపట్టి అందరికీ అందుబాటులోకి తేవాలని అధికారులను కోరినట్లు తెలిపారు. విజయవాడ పీడబ్ల్యూడీ గ్రౌండ్స్‌లో 125 అడుగుల అంబేడ్కర్ విగ్రహ ఏర్పాటే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్తశుద్ధికి ప్రత్యక్ష నిదర్శనమని వివరించారు. సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బత్తుల దేవానంద్, మాలమహానాడు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ బత్తుల అనిల్, వీసీకే పార్టీ నేత విద్యాసాగర్, భీం భారత్ నేత పాగళ్ల ప్రకాష్, అంబేడ్కర్ యూత్ నేత బత్తుల వీరాస్వామి, నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పరిశపోగు శ్రీనివాస్, దళిత నేత నల్లపు నీలాంబరం, మాజీ విద్యార్థి నేత వేము భగవాన్‌దాస్, ఎస్సీ సెల్ నేత కొప్పుల శ్రీనివాసరావు, బీసీ నేత తాటికొండ నరశింహారావు, ఎస్టీ నేత సోమి కమల్, కార్పొరేటర్లు బోడపాటి కిషోర్, అందుగుల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

యార్డుకు 1,13,180 బస్తాల మిర్చి

కొరిటిపాడు (గుంటూరు): గుంటూరు మార్కెట్ యార్డుకు మంగళవారం 1,13,180 మిర్చి బస్తాలు రాగా, గత నిల్వలతో కలిపి ఈ-నామ్ విధానం ద్వారా 1,09,602 బస్తాలు అమ్మకాలు జరిగాయి. నాన్ ఏసీ కామన్ రకం 334, నెంబర్-5, 273, 341, 4884, సూపర్-10 రకాల మిర్చి సగటు ధర రూ.8,500 నుంచి రూ.21,500 వరకు పలికింది. నాన్ ఏసీ ప్రత్యేక రకం తేజ, బాడిగి, దేవనూరు డీలక్స్ రకాల మిర్చి సగటు ధర రూ.7,500 నుంచి రూ.25,000 వరకు పలికింది. తాలు రకం మిర్చికి రూ.5,000 నుంచి రూ.12,500 వరకు ధర లభించింది. అమ్మకాలు ముగిసే సమయానికి యార్డులో ఇంకా 85,331 బస్తాలు మిర్చి నిల్వ ఉన్నట్లు యార్డు ఉన్నత శ్రేణి కార్యదర్శి ఐ.వెంకటేశ్వరరెడ్డి తెలిపారు.

సాగర్ నీటిమట్టం

విజయపురిసౌత్: నాగార్జునసాగర్ జలాశయ నీటిమట్టం మంగళవారం 553.50 అడుగుల వద్ద ఉంది. ఇది 217.5555 టీఎంసీలకు సమానంగా ఉంది. సాగర్ జలాశయం నుంచి కుడికాలువకి 10,040, ఎడమకాలువకు 8,986, ఎస్ఎల్‌బీసీకి 1,650, వరదకాలువకు 320 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. దీంతో సాగర్ జలాశయం నుంచి మొత్తం ఔట్‌ఫ్లోగా 20,996 క్యూసెక్కులు విడుదలవుతోంది.

రేపటి వరకు ఎడ్‌సెట్ ఆప్షన్ల నమోదుకు గడువు

గుంటూరు ఎడ్యుకేషన్: బీఈడీ కోర్సులో ప్రవేశానికై ఎడ్‌సెట్-222 కౌన్సెలింగ్‌లో భాగంగా కళాశాలలను ఎంపిక చేసుకునేందుకు ఈనెల 23 వరకు అవకాశం ఉందని లాడ్జి సెంటర్లోని ఏఎల్ బీఈడీ కళాశాల ప్రిన్సిపాల్, ఏఎన్‌యూ డీన్ ఆఫ్ ఫ్యాకల్టీ ఆఫ్ ఎడ్యుకేషన్ డాక్టర్ ఎం.ఎస్తేరు సునీల మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఎడ్‌సెట్‌లో కౌన్సెలింగ్‌లో ఏఎల్ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్, గుంటూరు (ఎయిడెడ్)కు సంబంధించిన కాలేజీ కోడ్ ఏఎల్‌సీజీగా ఉంటుందని, ఎడ్‌సెట్‌లో అర్హత పొంది, ఏఎల్ బీఈడీ కళాశాలలో చేరదలచుకున్న అభ్యర్థులు ఎంపిక చేసుకోవాలని సూచించారు. గతంలో ఇతర కళాశాలలను ఎంపిక చేసుకున్న అభ్యర్థులకు ఈనెల 24న ఆప్షన్లు సవరించుకునేందుకు అవకాశం ఉందని పేర్కొన్నారు.

వైద్య కళాశాలలో ఎన్‌ఎంసీ అధికారుల తనిఖీలు

గుంటూరు మెడికల్: గుంటూరు వైద్య కళాశాల, గుంటూరు జీజీహెచ్‌లో సోమవారం నేషనల్ మెడికల్ కౌన్సిల్(ఎన్‌ఎంసీ) అధికారులు ఉదయం 9 నుంచి రాత్రి 7 గంటల వరకు విస్తృతంగా తనిఖీలు చేశారు. గుంటూరు వైద్య కళాశాలలో ఐదు వైద్య విభాగాల్లో పీజీ సీట్లు పెంపుదల కోసం, రెండు సూపర్‌స్పెషాలిటీ వైద్య విభాగాల్లో పీజీ సీట్లు రెన్యువల్ కోసం కళాశాల అధికారులు ఎన్‌ఎంసీకి దరఖాస్తు చేశారు. ఎన్‌ఎంసీ నిబంధనల ప్రకారం కళాశాలలో వైద్య సౌకర్యాలు, వైద్య సిబ్బంది ఉన్నారా.. లేరా అనే విషయాలను పరిశీలించేందుకు దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన వైద్య అధికారులు తనిఖీ చేపట్టారు. జనరల్ సర్జరీ, జనరల్ మెడిసిన్, ఎమర్జెన్సీ మెడిసిన్, పెథాలజీ, మైక్రోబయాలజీ, పీడియాట్రిక్ సర్జరీ, కార్డియాలజీ వైద్య విభాగాల్లో ఎన్‌ఎంసీ ఇన్‌స్పెక్టర్లు తనిఖీలు చేశారు. జీజీహెచ్ ఓపీ విభాగం, ఇన్‌పేషెంట్ విభాగం, ల్యాబ్‌లు, ఆపరేషన్ థియేటర్లు, ఐసీయూ, కళాశాలలో లెక్చర్ గ్యాలరీలు, లైబ్రరీ, తనిఖీలు చేశారు.

యూనియన్ బ్యాంక్ / Union Bank — **ఎడ్లపాడు బ్రాంచ్**
చిరునామా: డి.నం. 6-74/1, మెయిన్ రోడ్డు, గుంటూరు, ఎడ్లపాడు - 522233. ఫోన్ నం. 08647-276108

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8(6)కు నిబంధనతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కోసం ఇ-వేలం అమ్మకం ప్రకటన

ఇంతకుముందరి ఆంధ్రాబ్యాంక్, ఇప్పటి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు తనఖాపెట్టబడిన/ ఛార్జ్‌చేయబడిన దిగువ వివరించిన స్థిరాస్తులు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిచే స్వాధీనతలోకి తీసుకోబడినవని, అవి దిగువ తెలిపిన (రుణగ్రహీతలు/ కో-ఆబ్లిగెంట్స్/ తనఖాపెట్టిన వ్యక్తులు/ గ్యారంటార్లు) నుండి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు బకాయి ఉన్న దిగువ తెలిపిన మొత్తం రాబట్టుకొనుటకు "ఎక్కడ ఎలా ఉన్నదో అక్కడ అలా, ఉన్నది ఉన్నట్లుగా" మరియు "అక్కడ ఏమున్నదో అదే" ప్రాతిపదికన 10.03.2023న ఇ-వేలం ద్వారా విక్రయించబడునని సాధారణ ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రహీతలకు/ కో-ఆబ్లిగెంట్స్‌కు/ తనఖాపెట్టిన వ్యక్తులకు/ గ్యారంటార్‌లకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.
రిజర్వు ధర మరియు బయానా దిగువ వివరించిన సంబంధిత ఆస్తులకు ఎదురుగా పేర్కొన్న విధంగా ఉంటాయి.

1) రుణగ్రహీత(లు)/ తనఖాపెట్టిన వ్యక్తి(లు)/ గ్యారంటార్(లు): మెసర్స్ గాయత్రి కాటన్ ట్రేడర్స్, ప్రొప్రయిటర్ శ్రీ కల్లూరి పవన్ కుమార్, చిరునామా : 6-40-2, పెద్ద బజార్, ఎడ్లపాడు, గుంటూరు - 522 233. 2) పేరు : శ్రీమతి కల్లూరి నాగరాణి, చిరునామా : భర్త కల్లూరి పవన్ కుమార్, 6-40-2, పెద్ద బజార్, ఎడ్లపాడు, గుంటూరు - 522 233.
చెల్లించవలసిన బకాయి మొత్తం : 31.12.2022 నాటికి రూ. 95,48,598.41 (తొంబై ఐదు లక్షల నలభై ఎనిమిది వేల ఐదు వందల తొంబై ఎనిమిది రూపాయల నలభై ఒక్క పైసలు మాత్రమే) + తదుపరి వడ్డీ, వ్యయాలు మరియు చార్జీలు.

స్థిరాస్తి వివరణ

1) కల్లూరి నాగరాణికి చెంది ఉండి గుంటూరు, ఎస్ఆర్‌బి ఉమెన్ కాలేజ్, జెఎస్ఆర్ టవర్స్ ఎదురుగా, విజయపురి కాలనీ, 7వ లైన్, జెకెసి కాలేజ్ రోడ్, కొరిటెపాడు, డి.నం. 68/1, సన్నిధి రెసిడెన్సీ అపార్ట్‌మెంట్, 4వ అంతస్తు, భూమి మరియు భవనం - రెసిడెన్షియల్ అపార్ట్‌మెంట్ ఫ్లాట్ నం. 503 మరియు సరిహద్దులు: ఉత్తరం : కె. సుబ్బారావు మరియు ఇతరులు 701/2 అడుగులు, దక్షిణం : బజార్ 701/2 అడుగులు, తూర్పు : ఓ. బాపిరెడ్డి మరియు ఇతరులు 115 అడుగులు, పశ్చిమం : కె. సుబ్బారావు ఆస్తి ఉమ్మడి 15 అడుగుల వెడల్పు రోడ్డు 113.1/2 అడుగులు.

రిజర్వు ధర: రూ. 39,70,000/- బయానా: రూ. 3,97,000/- బిడ్ ఇంక్రిమెంట్: రూ. 39,000/-

2) ఎడ్లపాడు, గుంటూరు - 522 233, ఎన్‌టిఆర్ విగ్రహం సెంటర్ దగ్గర, డి.నం. 362/ఎ, భూమి మరియు భవనం-రెసిడెన్షియల్ బిల్డింగ్ డి.నం. 6-40/2 మరియు సరిహద్దులు: తూర్పు : కొరిటాల బజార్ 24.8, దక్షిణం : ఎలిశెట్టి అంజమ్మ 24.10, పశ్చిమం : మాలెళ్ళ ఆదిలక్ష్మి 24.10, ఉత్తరం : గాలి బజార్ 25.6.

రిజర్వు ధర: రూ. 16,15,000/- బయానా: రూ. 1,61,500/- బిడ్ ఇంక్రిమెంట్: రూ. 16,000/-

2) రుణగ్రహీత(లు)/తనఖాపెట్టిన వ్యక్తి(లు)/గ్యారంటార్(లు): 1) పేరు : మెసర్స్ విజయసాయి కాటన్ ట్రేడర్స్, ప్రొప్రయిటర్ శ్రీమతి రావూరి మాధవి, చిరునామా:భర్త రావూరి నాగేశ్వరరావు, లింగారావుపాలెం, ఎడ్లపాడు మెయిన్ రోడ్, ఎడ్లపాడు - 522 233. 2) పేరు : రావూరి నాగేశ్వరరావు, (కో-ఆబ్లిగెంట్), చిరునామా : తండ్రి కోటయ్య, లింగారావుపాలెం (గ్రా., , ఎడ్లపాడు మం., గుంటూరు జిల్లా - 522 233. 3) పేరు : ఆతోట రామారావు (కో-ఆబ్లిగెంట్), చిరునామా: తండ్రి సుబ్బారావు, దింతెనపాడు, ఎడ్లపాడు మెయిన్ రోడ్.
చెల్లించవలసిన బకాయి మొత్తం : 30.11.2022 నాటికి రూ. 1,61,64,000.00 (ఒక కోటి అరవై ఒక్క లక్షల అరవై నాలుగు వేల రూపాయలు మాత్రమే) + తదుపరి వడ్డీ, వ్యయాలు మరియు చార్జీలు.

స్థిరాస్తి వివరణ

నాగేశ్వరరావు పేరున కలిగి ఉండి 1.22 సెంట్ల విస్తీర్ణంతో గుంటూరు జిల్లా, పిన్ కోడ్ : 522 233, ఎడ్లపాడు మండలం, మద్దిపాలెం గ్రామం, ఉన్నవ పంచాయతీ, మద్దిపాలెం గ్రామంలోని డోర్ నం. 51-1బి మరియు 51-2బి లోని భూమి మరియు భవనం - నివాస ఇల్లు యావత్తు, సరిహద్దులు : ఉత్తరం : రావూరి కోటయ్యకు చెందిన ఆస్తి, దక్షిణం : బొద్దు సుబ్బారెడ్డికి చెందిన ఆస్తి, తూర్పు : అబ్బూరి వెంకటరావు స్టోన్ క్రషర్, పశ్చిమం : రావూరి కోటయ్యకు చెందిన ఆస్తి మరియు నేషనల్ హైవే రోడ్డు.
ఇదే ఆస్తి మెసర్స్ విజయ దుర్గ స్టోన్ క్రషర్, ప్రొప్రయిటర్ రావూరి నాగేశ్వరరావుకు కూడా అందజేయబడింది.
1. రుణగ్రహీత : మెసర్స్ విజయదుర్గ స్టోన్ క్రషర్ శ్రీ రావూరి నాగేశ్వరరావు తండ్రి కోటయ్య, లింగారావుపాలెం మెయిన్‌రోడ్, ఎడ్లపాడు - 522 233. 2. కో-ఆబ్లిగెంట్ : 1) శ్రీ మందేపూడి శ్రీనివాసరావు తండ్రి రాఘవయ్య, లింగారావుపాలెం గ్రామం, ఎడ్లపాడు మండలం, గుంటూరు జిల్లా, ఆం.ప్ర. - 522 233.

రిజర్వు ధర: రూ. 1,22,00,000/- బయానా: రూ. 12,20,000/- బిడ్ ఇంక్రిమెంట్: రూ. 1,22,000/-

ఇ-వేలం తేదీ మరియు సమయం : 10.03.2023
మ. 03.00 గంటల నుండి సా. 05.00 గంటల వరకు

(10 నిమిషాల అపరిమిత ఆటో పొడిగింపులతో) ఇ-ఆక్షన్ వెబ్‌సైట్ www.mstcecommerce.com. అమ్మకం యొక్క వివరమైన నియమ నిబంధనల కోసం www.unionbankofindia.com లో ఏర్పాటు చేసిన లింక్‌ను దర్శించండి.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8(6)/ రూల్ 9(1) క్రింద చట్టబద్ధమైన 15 రోజుల అమ్మకం ప్రకటన
పైన తెలిపిన తేదీన ఇ-వేలం అమ్మకం నిర్వహించుటకు సంబంధించి సదరు రుణం యొక్క రుణగ్రహీతలను మరియు గ్యారంటార్‌లకు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 8(6)/ రూల్ 9(1) క్రింద దీనిని నోటీసుగా పరిగణించవలెను.

తేది : 21.02.2023 — చీఫ్ మేనేజర్ అండ్ అధీకృత అధికారి
ప్రదేశం : ఎడ్లపాడు — యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఇంతకు ముందరి ఆంధ్రాబ్యాంక్)

ప్రపంచానికే ఫార్మా హబ్ భారత్

- వీసీ ఆచార్య పి.రాజశేఖర్
- ఏఎన్‌యూలో జాతీయ సదస్సు



పత్రాలు మార్చుకుంటున్న ఏఎన్‌యూ వీసీ ఆచార్య రాజశేఖర్, నైపర్ డైరెక్టర్ డాక్టర్ శశిబాల సింగ్

ఏఎన్‌యూ: ప్రపంచానికి ఫార్మా హబ్‌గా భారత్ మారుతోందని వీసీ ఆచార్య పి.రాజశేఖర్ వెల్లడించారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ ఫార్మసీ కళాశాల ఆధ్వర్యంలో 'ఇండియా, ఫార్మసీ ఆఫ్ ది వరల్డ్ యాన్ అనాలసిస్' అనే అంశంపై మంగళవారం నిర్వహించిన జాతీయ సదస్సుకు వీసీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ రోగనిర్ధారణ నివారణకు ప్రాచీన కాలంలో ట్రైబల్ జాతులు వాడే సాంప్రదాయ మందుల నుంచి నేటి ఆధునిక మందుల వరకు రోగకారకాలు వాటి పనితీరుపై అవగాహన అవసరమన్నారు. విశిష్టాధిపతిగా పాల్గొన్న ఇండియా ఫార్మాసిటికల్ అసోసియేషన్ పూర్వాధ్యక్షుడు డాక్టర్ రావు వడ్లమూడి 'ఇండియా ఫార్మసీ ఆఫ్ ది వరల్డ్ అండ్ ఆన్ ఎనాలసిస్ట్' అనే ప్రసంగిస్తూ ప్రపంచంలో ఎక్కువ మోతాదులో వ్యాక్సిన్ తయారు చేయడంలో, జనరిక్ మందులను తయారు చేసి ఎగుమతి చేయటంలోను భారతదేశం మొదటి స్థానంలో ఉందన్నారు. ఒక మందుకు ఒక్కరోగానికే కాకుండా మిగతా రోగాలను కూడా తగ్గించే ధర్మాలు ఉన్నాయని శాస్త్రవేత్తలు వాటిపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. హైదరాబాద్ నైపర్ సంస్థ డైరెక్టర్ డాక్టర్ శశిబాల సింగ్ ప్రసంగిస్తూ ఫార్మసీ జీవన శాస్త్రం లాంటి ఎన్ని కోర్సులు చదివినా మానవత్వంతో సమాజ సేవ చేయాలన్నారు.

నైపర్, ఏఎన్‌యూల మధ్య ఎంఓయూ

నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫార్మసిటికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ (నైపర్)హైదరాబాదుకు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయానికి మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. విద్యార్థులకు పరిశోధన ప్రాజెక్టులు, ట్రైనింగ్ ప్రోగ్రామ్స్ నైపర్‌లో ఉన్న సదుపాయాలను పరిశోధనలను వినియోగించుకోవడానికి ఫ్యాకల్టీ ఎక్స్ఛేంజ్ కోలాబరేటివ్ రీసెర్చ్ అంశాలు ఎంఓయూలో భాగంగా కొనసాగుతాయి.

నైపర్ హైదరాబాద్ డైరెక్టర్ డాక్టర్ శశి బాల సింగ్, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య బి.కరుణ ఎంఓయూ పత్రాలపై సంతకాలు చేశారు. ఏఎన్‌యూ వీసీ, నైపర్ డైరెక్టర్ ఎంఓయూ పత్రాలు మార్చుకున్నారు. కార్యక్రమంలో ఏఎన్‌యూ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎ.ప్రమీలారాణి, నైపర్ ఇన్చార్జ్ రిజిస్టర్ డాక్టర్ ఎస్.గణనాథన్, ఫార్మసి కళాశాల అధ్యాపకులు డాక్టర్ డి.రవిశంకర్ రెడ్డి, డాక్టర్ యు.అన్నపూర్ణ, డాక్టర్ కె.సుజనా, డాక్టర్ ఎం.గాయత్రి రమ్య, డాక్టర్ పి.రవి, డాక్టర్ కె.ఈ. ప్రవళిక, డాక్టర్ సి.హెచ్.సజని, విద్యార్థులు, పరిశోధకులు పాల్గొన్నారు.

ఏపీ ఎన్జీవో సంఘం రాష్ట్ర నేతలకు సన్మానం



ఏపీ ఎన్జీవో రాష్ట్ర నేతలను సన్మానిస్తున్న దృశ్యం

గుంటూరు మెడికల్: ఏపీ ఎన్జీవో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులుగా రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికైన రాష్ట్ర అధ్యక్షుడు బండి శ్రీనివాసరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.వి.శివారెడ్డిలను మంగళవారం గుంటూరులోని ఏపీ ఎన్జీవో హోంలో ఘనంగా సన్మానించారు. రాష్ట్ర దేవదాయ, ధర్మాదాయశాఖ కార్యనిర్వాహక అధికారుల సంఘం ఆధ్వర్యంలో సన్మానం నిర్వహించారు. సభకు దేవదాయ శాఖ రాష్ట్ర ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు ఎస్.నరసింహ బాబు అధ్యక్షత వహించారు. ప్రత్యేక అతిథులుగా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు ఎస్.చంద్రశేఖర్ రెడ్డి, ఏపీ ఎన్జీవో జిల్లా అధ్యక్షుడు ఘంటసాల శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి శెట్టిపల్లి సతీష్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా నరసింహబాబు మాట్లాడుతూ దేవదాయ శాఖలో కార్యనిర్వాహక అధికారుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. పండుగ సమయంలో ప్రత్యేక రోజులలో వారికి ఇంటికి వెళ్లే సమయం ఉండదని 24 గంటలు సన్నిధిలోనే ఉంటారని, ప్రోటోకాల్ సమస్యలు అత్యధికంగా ఉంటాయని వెల్లడించారు. బండి శ్రీనివాసరావు మాట్లాడుతూ దేవదాయ శాఖ ఉద్యోగుల విధి నిర్వహణ కత్తి మీద సాము లాంటిదని పేర్కొన్నారు. పండుగలు, పర్వదినాలలో ఉద్యోగ బాధ్యత నిర్వహించాల్సి ఉంటుందన్నారు. శాఖ ఉద్యోగుల పదోన్నతులు, ఇతర సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కె.వి.శివారెడ్డి మాట్లాడుతూ ఉద్యోగులకు రావలసిన డీఏలు సరెండర్ లీవులు జీపీఎఫ్ తక్షణం విడుదల చేయాలని కోరారు. లేని పక్షంలో ఏపీ జేఏసీ కార్యాచరణ మేరకు ఉద్యమ బాట పడతామన్నారు. కార్యక్రమంలో దేవదాయ శాఖ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సి.హెచ్.గారబాబు, జిల్లా అధ్యక్షుడు కృష్ణారెడ్డి, జిల్లా కార్యదర్శి బి.అశోక్ పాల్గొన్నారు.

పెదకాకానిలో వ్యక్తి ఆత్మహత్య

పెదకాకాని: వ్యక్తి ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన పెదకాకాని యాగంటి అపార్ట్‌మెంట్‌లో చోటు చేసుకుంది. పెదకాకాని గ్రామానికి చెందిన శ్రీనాగ తనూజతో గుంటూరుకు చెందిన పసుపులేటి కృష్ణచైతన్యకు నాలుగేళ్ల క్రితం వివాహమైంది. కృష్ణచైతన్య తల్లిదండ్రులు దుబాయిలో నివశిస్తున్నారు. గత ఏడాది కాలంగా కృష్ణచైతన్య పెదకాకాని భ్రమరాంబపురం కాలనీలో కొర్రమేను చేపల పెంపకం చేపట్టాడు. అయితే ఈనెల 13వ తేదీన దుబాయిలో ఉన్న తల్లి పసుపులేటి జానకీదేవి కుమారుడికి ఫోన్ చేసి మాట్లాడింది. ఆ తరువాత ఫోన్ చేసినప్పటికీ స్విచాఫ్ వచ్చింది. అనుమానంతో దుబాయి నుంచి బయలు దేరిన తల్లి ఈనెల 20వ తేదీ సాయంత్రం 5 గంటలకు అపార్ట్‌మెంట్‌కు చేరుకోగా అప్పటికే రూం నుంచి దుర్వాసన రావడాన్ని గమనించింది. తలుపులు తెరచి చూడగా కృష్ణచైతన్య (33) ఉరివేసుకుని వేలాడుతున్నాడు. కృష్ణచైతన్య మృతి చెంది ఐదు రోజులుపైనే అయి ఉంటుందని భావిస్తున్నారు. సంఘటనా స్థలానికి పోలీసులు చేరుకుని దర్యాప్తు చేపట్టారు. భార్య శ్రీనాగతనూజ ఆమె తల్లిదండ్రులు ఆస్తులు అమ్ముకుని వచ్చి వ్యాపారం చేయాలని ఒత్తిడి చేస్తున్నారని మృతుడి తల్లి జానకీదేవి పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ బండారు సురేష్‌బాబు తెలిపారు.

ఆటోనగర్ మర్రి ఇండస్ట్రీస్‌లో అగ్నిప్రమాదం

పెదకాకాని: గుంటూరు ఆటోనగర్‌లోని మర్రి ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్‌లో అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. ఆటోనగర్‌లోని లారీ స్టాండ్ సమీపంలోని గత కొంతకాలంగా మర్రి ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ పేరుతో మిషనరీ ఏర్పాటు చేసి అందులో ఫ్లెక్సీలు, హోర్డింగ్‌లు ఆర్డర్లపై కాంట్రాక్ట్ పద్ధతిలో తయారు చేస్తున్నారు. మర్రి ఇండస్ట్రీస్‌లో ఫ్లెక్సీలు, హోర్డింగ్‌లు, వారిటి అమర్చే లైట్లకు సంబంధించిన పెద్ద ఎత్తున ముడి సరుకు నిల్వ ఉంది. మంగళవారం ఉదయం ఒక్కసారిగా గోడౌన్‌లో మంటలు వ్యాపించాయి. సిబ్బంది భయంతో బయటకు పరుగులు తీశారు. కొద్ది సేపట్లోనే ప్లాస్టిక్ పేపర్లు, ఫ్లెక్సీ తయారు చేసే రీళ్లకు మంటలు అంటుకుని పెద్ద ఎత్తున చెలరేగాయి. స్థానికుల సమాచారంతో గుంటూరు అగ్నిమాపకశాఖ సిబ్బంది, పెదకాకాని పోలీసులు సంఘటనా స్థలం వద్దకు చేరుకున్నారు. ఫైర్ ఇంజిన్లతో మంటలను అదుపులోకి తీసుకు వచ్చారు. అప్పటిలో గోడౌన్‌లో ఉన్న ముడిసరుకు కాలిబూడిదైపోయింది. ఈ గోడౌన్‌ను మర్రి అనిల్ నిర్వహిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ కారణంగానే మంటలు వ్యాపించి ఉంటాయని భావిస్తున్నారు. నష్టం అంచనా సుమారు రూ.3 కోట్ల వరకూ ఉండవచ్చని అంచనా. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పెదకాకాని సీఐ బండారు సురేష్‌బాబు తెలిపారు.

సీఐడీ విచారణకు ఐటీడీపీ నేత

నగరంపాలెం: గుంటూరు నగరంలోని ప్రాంతీయ సీఐడీ కార్యాలయంలో మంగళవారం ఐటీడీపీ నేత మణిరత్నంను విచారించారు. దివంగత ఏపీ మంత్రి మేకపాటి గౌతమ్‌రెడ్డి ట్విట్టర్ ఖాతాను ట్యాగ్ చేసిన ఘటనపై గతంలో ఐటీడీపీ నేత బి.మణిరత్నంకు సీఐడీ అధికారులు నోటీసులు జారీచేసిన విషయం విదితమే.. ఈ క్రమంలో మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విచారించారు. 'మంచోడు మణి' అనే ఖాతా ఎవరది అనే వివరాలను అతని వద్ద సేకరించారు. విచారణ అనంతరం అతన్ని పంపించారు.

శ్రీ భావనారాయణ స్వామి వారి దేవస్థానము, పొన్నూరు పట్టణం మరియు గుంటూరు జిల్లా.
'ఇ' ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
శ్రీ భావన్నారాయణ స్వామి వారి దేవస్థానం నందు వివిధ అభివృద్ధి పనుల కొరకు టెండరు ప్రకటన జారీ చేయడమైనది. మిగిలిన వివరముల కొరకు https://tender.apeprocurement.gov.in లో చూడవచ్చు
సహాయ కమీషనరు మరియు కార్యనిర్వహణాధికారి
శ్రీ భావన్నారాయణ స్వామి వారి దేవస్థానం. ఫోన్ : 9030258210

నేడు కళ్లజోళ్ల పంపిణీ

- భజరంగ్ ఫౌండేషన్ సీఈఓ అంబటి మురళీకృష్ణ

కొరిటెపాడు (గుంటూరు): భజరంగ్ ఫౌండేషన్ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జగన్నామ సంక్షేమ సంవత్సర కార్యక్రమంలో భాగంగా సమాజంలో శాంతిభద్రతలను కంటికి రెప్పలా కాపాడుతున్న పోలీసు ఉద్యోగుల కంటి వెలుగుల కోసం ఈ నెల 15వ తేదీన పోలీసు పెరేడ్ మైదానంలో నేత్రజ్యోతి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని భజరంగ్ ఫౌండేషన్ సీఈఓ అంబటి మురళీకృష్ణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫౌండేషన్ నేత్ర జ్యోతి కార్యక్రమంలో పోలీసు ఉద్యోగులు, హోంగార్డులు, వారి కుటుంబ సభ్యులు 1056 మంది నేత్ర పరీక్షలు చేయించుకోవడం జరిగిందన్నారు. వారిలో కళ్లజోళ్లు అవసరమైన 781 మందికి బుధవారం సాయంత్రం 3.30 గంటల నుంచి 6 గంటల వరకు పోలీసు పెరేడ్ గ్రౌండ్‌లో అందజేయడం జరుగుతుందని వెల్లడించారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్ట్రెస్డ్ అసెట్స్ మేనేజ్‌మెంట్ బ్రాంచ్ (4106)
5-9-76, 2వ మరియు 3వ అంతస్తు, ప్రభాత్ టవర్స్, ఎస్‌బిఐ అమరావతి LHO ఎదురుగా, చాపెల్ రోడ్, గన్‌ఫౌండ్రీ, హైదరాబాద్-500 001. ఇ-మెయిల్ : team1samb.sec@sbi.co.in

అధీకృత అధికారి : శ్రీ సి. రవిశంకర్, ఇ-మెయిల్ ఐడి: team1samb.sec@sbi.co.in, మొబైల్ నం. 8008222340

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 6(2) మరియు రూల్ 8(6)తో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద చర మరియు స్థిరాస్తుల అమ్మకం కోసం ఇ-వేలం అమ్మకం ప్రకటన

వీరికి: (1) మెసర్స్ సింధూర పేపర్ ప్రైవేట్ లిమిటెడ్ (ఇంతకుముందు మెసర్స్ సంజయ్ క్రాఫ్ట్ పేపర్ ప్రైవేట్ లిమిటెడ్), I) సస్పెండ్ చేయబడిన డైరెక్టర్ శ్రీ పాలేటి నాగేశ్వరరావు, డి.నం. 1-115, ఆర్.ఎస్.నం. 239/5, 6బి, లక్ష్మి నగర్, మారంపల్లి గ్రామం, గున్నంపల్లి పంచాయతీ, ద్వారక తిరుమల మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్. II) శ్రీ బి. నాగభూషణ్ రావు (రిజొల్యూషన్ ప్రొఫెషనల్), డి.నం. 1-115, ఆర్.ఎస్.నం. 239/5, 6బి, లక్ష్మి నగర్, మారంపల్లి గ్రామం, గున్నంపల్లి పంచాయతీ, ద్వారక తిరుమల మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్. (2) శ్రీ పాలేటి నాగేశ్వర రావు, తండ్రి శ్రీ పి.కృష్ణ మూర్తి, (3) శ్రీ పాలేటి కృష్ణ మూర్తి చౌదరి, తండ్రి శ్రీ పి.నాగేశ్వర రావు, (4) శ్రీమతి పాలేటి పద్మజ, భర్త శ్రీ పాలేటి నాగేశ్వర రావు, (5) శ్రీ పాలేటి కృష్ణ సింధూర, తండ్రి పి.నాగేశ్వర రావు, (క్ర.నం. 2 నుండి 5 వరకు చిరునామాలు కలిపి దిగువ తెలియజేయబడినవి) R/o. ఫ్లాట్ నం. 504, గిరిశిఖర ఎన్‌క్లేవ్, హిల్‌టాప్ కాలనీ, ఎర్రమంజిల్, ఖైరతాబాద్, హైదరాబాద్-500082, (6) శ్రీ చుక్కపల్లి శివ రామ పుల్లయ్య, తండ్రి శ్రీ సిహెచ్.రాఘువయ్య, (7) శ్రీ చుక్కపల్లి రఘునాథ్ బాబు, తండ్రి శ్రీ సిహెచ్.శివ రామ పుల్లయ్య (క్ర.నం. 6 మరియు 7 చిరునామాలు కలిపి దిగువ తెలియజేయబడినవి), R/o. డోర్ నం. 7-5-27, చదలవాడ, కృష్ణయ్య స్ట్రీట్, గంగానమ్మ స్ట్రీట్ దగ్గర, తెనాలి, గుంటూరు జిల్లా-522201 (ఆం.ప్ర.), (8) శ్రీమతి కన్నెధార భారతి సుధ, భర్త స్వర్గీయ శ్రీ కె.రమేష్ బాబు, (9) శ్రీమతి కన్నెధార లోహిత కృష్ణ, తండ్రి స్వర్గీయ శ్రీ కె.రమేష్ బాబు (క్ర.సం. 8 మరియు 9 చిరునామాలు కలిపి దిగువ తెలియజేయబడినవి), R/o. ఫ్లాట్ నం. 410, గిరిశిఖర ఎన్‌క్లేవ్, హిల్‌టాప్ కాలనీ, ఎర్రమంజిల్, హైదరాబాద్-500082. సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన/ ఛార్జ్ చేయబడిన దిగువ వివరించిన స్థిరాస్తులు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, స్ట్రెస్డ్ అసెట్స్ మేనేజ్‌మెంట్ బ్రాంచ్ (4106), 5-9-76, 2వ మరియు 3వ అంతస్తు, ప్రభాత్ టవర్స్, ఎస్‌బిఐ అమరావతి ఎల్‌హెచ్‌ఓ ఎదురుగా, ఛాపెల్‌రోడ్, గన్‌ఫౌండ్రీ, హైదరాబాద్ - 500 001, సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అధీకృత అధికారిచే నిర్మాణాత్మకంగా/ లాంఛనప్రాయంగా స్వాధీనతలోకి తీసుకోబడినవని అవి దిగువ తెలిపిన బకాయిలు రాబట్టుకునేందుకు 17.03.2023న "ఎక్కడ ఎలా ఉన్నవో", "అక్కడ ఆ విధంగానే" "ఉన్నవి ఉన్నట్లుగా" మరియు "అక్కడ ఏమున్నవో అదే స్థితిలో" విక్రయించబడునని సాధారణ ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రహీత(లు)కు మరియు గ్యారంటార్(లు)కు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.

కంపెనీ, రుణగ్రహీతలు మరియు గ్యారంటార్ల యొక్క సమాన చార్జ్, ఉమ్మడి, విడివిడిగా మరియు ఇండిపెండెంట్ చార్జ్ క్రింద తనఖాపెట్టిన సెక్యూరిటీల పైన లయబిలిటీలు/ బకాయి మొత్తాలు తెలియజేసే పట్టిక:

క్ర. సం.	బ్యాంక్ పేరు	15.06.2022 నాటికి బకాయి మొత్తం	15.06.2022 వరకు జమ అయిన వడ్డీ	పూర్తి బకాయి మొత్తం
1	స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా	27,37,78,611.88	14,41,21,594.12	41,79,00,206.00
2	యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా	19,73,74,943.00	7,40,46,206.00	27,14,21,149.00
3	ఇండియన్ బ్యాంక్	14,88,98,381.76	8,12,32,322.92	23,01,30,704.68
			పూర్తి మొత్తం	91,94,52,059.68

రుణగ్రహీత మెసర్స్ సింధూర పేపర్ ప్రైవేట్ లిమిటెడ్ (ఇంతకుముందు మెసర్స్ సంజయ్ క్రాఫ్ట్ పేపర్ ప్రైవేట్ లిమిటెడ్), మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ పాలేటి నాగేశ్వరరావు నుండి సెక్యూర్డ్ క్రెడిటార్‌కు బకాయి ఉన్న మొత్తం 3 కన్సార్షియం బ్యాంకుల మొత్తం బకాయిలు కలిపి 15.06.2022 నాటికి రూ. 91,94,52,059.68 (తొంభై ఒక్క కోట్ల తొంభై నాలుగు లక్షల యాభై రెండు వేల యాభై తొమ్మిది రూపాయల అరవై ఎనిమిది పైసలు మాత్రమే) + 16.06.2022 నుండి వర్తింపుతో కాంట్రాక్చువల్ రేటు వంతున దానిపై వడ్డీ మరియు ఖర్చులు + అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, ఛార్జీలు మొదలైనవి (రుణగ్రహీత / గ్యారంటార్లు, కంపెనీచే చెల్లించబడిన మొత్తం మరియు డిమాండ్ నోటీసు జారీ చేసిన తరువాత ఆస్తుల వేలం అమ్మకం ద్వారా ఏదైనా మొత్తం రాబట్టుకోబడితే ఆ మొత్తం తగ్గించి) రిజర్వు ధర, ఆస్తి వేలం తేది మరియు సమయం దిగువ తెలియజేయబడినవి :

అమ్మకానికి ఉంచిన ఆస్తుల వివరణ

ఆస్తి నం.1 (ఎ) : నున్న గ్రామం, కృష్ణా జిల్లా, ఆం.ప్ర. వద్ద ఉన్నవి : స్థిరాస్తి యజమాని: శ్రీమతి కన్నెధార భారతి సుధ, భర్త స్వర్గీయ శ్రీ కె.రమేష్‌బాబు, డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్ విజయవాడ, కృష్ణా జిల్లా వద్ద నమోదైంది. కృష్ణా జిల్లా, విజయవాడ రూరల్, నున్న గ్రామం మరియు గ్రామ పంచాయతీ వద్ద గల RS No. 752/1 లో 304 చ.గజాలు లేదా 254 చ.మీ. విస్తీర్ణం గల ACC కన్‌స్ట్రక్టెడ్ షెడ్‌తో సహా ఖాళీ భూమి యావత్తు. సరిహద్దులు: డాక్యుమెంట్ నం. 13253/2006 తేది 06.10.2006 ప్రకారం: తూర్పు: శ్రీమతి కె.లోహిత కృష్ణా ఆస్తి (30'-7"), పశ్చిమం: విజయవాడ నుండి నూజివీడు రోడ్డు (35'-0"), దక్షిణం: శ్రీ ధన్నవనేని సత్యనారాయణ మరియు ఇతరుల ఆస్తి (96'-4"), ఉత్తరం: శ్రీ కొమ్మారెడ్డి రామిరెడ్డి మరియు ఇతరుల ఆస్తి (79'-6")

ఆస్తి నం.1 (బి) : నున్న గ్రామం, కృష్ణా జిల్లా, ఆం.ప్ర. వద్ద ఉన్నవి: స్థిరాస్తి యజమాని: శ్రీమతి కన్నెధార లోహిత కృష్ణ, తండ్రి స్వర్గీయ శ్రీ కె.రమేష్ బాబు, డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్ విజయవాడ, కృష్ణా జిల్లా వద్ద నమోదైంది. కృష్ణా జిల్లా, విజయవాడ రూరల్, నున్న గ్రామం మరియు గ్రామ పంచాయతీ వద్ద గల RS No. 752/1 లో 302 చ.గజాలు లేదా 252.5 చ.మీ. విస్తీర్ణం గల ACC కన్‌స్ట్రక్టెడ్ షెడ్‌తో సహా ఖాళీ భూమి యావత్తు. సరిహద్దులు: డాక్యుమెంట్ నం. 13254/2006 తేది 06.10.2006 ప్రకారం: తూర్పు: 15 అడుగుల వెడల్పు రోడ్డు, పశ్చిమం: శ్రీమతి కన్నెధార భారతి సుధ ఆస్తి (30'-7"), దక్షిణం: శ్రీ ధన్నవనేని సత్యనారాయణ మరియు ఇతరుల ఆస్తి (89'-6"), ఉత్తరం: శ్రీ కొమ్మారెడ్డి రామిరెడ్డి మరియు ఇతరుల ఆస్తి (89'-6") (ఆస్తి 1(ఎ) మరియు 1(బి) - ఉమ్మడి అమ్మకం).

రిజర్వు ధర: రూ. 88,00,000/-, బయానా: రూ. 8,80,000/-, వేలం తేది: 17.03.2023
వేలం సమయం: ఉ. 11.00 గం.నుండి సా.4.00 గం.వరకు. బిడ్ ఇంక్రిమెంట్ : రూ. 1,00,000/-

ఆస్తి నం. 2: విజయవాడ టౌన్, కృష్ణా జిల్లా, ఆం.ప్ర. వద్ద ఉన్నవి: స్థిరాస్తి యజమాని: శ్రీ చుక్కపల్లి రఘునాథ్ బాబు, తండ్రి శ్రీ సిహెచ్.శివ రామ పుల్లయ్య, SRO పటమట, విజయవాడ డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్, కృష్ణా జిల్లా వద్ద నమోదైంది. కృష్ణా జిల్లా, విజయవాడ టౌన్ గెజిటెడ్ ఆఫీసర్స్ కాలనీ సమీపాన పటమట వద్ద గల డోర్ నం. 59/A-21/4/5/2A2 కలిగిన "శ్రీ వరుణ్ సాయి ఎన్‌క్లేవ్"గా పిలువబడే, 547.55 చ.గజాలలో 54 చ.గజాల అవిభాజ్య నిర్దిష్ట వరదని వాటాతోపాటు 1656 చ.అ.ల ప్లింత్ ఏరియా విస్తీర్ణం + 100 చ.అ.ల కార్ పార్కింగ్ ఏరియా మరియు 100 చ.అ.ల కామన్ ఏరియా కలిగి ఉన్న నివాస ఫ్లాట్ నం. 101, 102 (3BHK) యావత్తు. డాక్యుమెంట్ నం. 8341/2012 తేది 30.11.2012 ప్రకారం: అపార్ట్‌మెంట్ భూమి సరిహద్దులు: తూర్పు: శ్రీ చనుమోలు కృష్ణమూర్తి మరియు ఇతరుల ఆస్తి, పశ్చిమం: మున్సిపల్ రోడ్డు, ఉత్తరం: శ్రీమతి కంచర్ల విజయలక్ష్మి మరియు ఇతరుల ఆస్తి, దక్షిణం: శ్రీ కొమ్మినేని రాజేశ్వరి మరియు ఇతరుల ఆస్తి. ఫ్లాట్ నం. 101, 102 (3BHK) కు సరిహద్దులు: తూర్పు: ఖాళీ, పశ్చిమం: ఖాళీ, ఉత్తరం: కామన్ కారిడార్, దక్షిణం: ఖాళీ.

రిజర్వు ధర: రూ. 50,00,000/-, బయానా: రూ. 5,00,000/-, వేలం తేది: 17.03.2023
వేలం సమయం: ఉ. 11.00 గం.నుండి సా.4.00 గం.వరకు. బిడ్ ఇంక్రిమెంట్ : రూ. 50,000/-

ఆస్తి నం. 3: "తెనాలి", గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ వద్ద గల స్థిరాస్తి యజమాని : శ్రీ చుక్కపల్లి శివరామ పుల్లయ్య తండ్రి రాఘవయ్య, గుంటూరు జిల్లా, సబ్ రిజిస్ట్రార్, తెనాలి వద్ద నమోదు చేయబడింది. గుంటూరు జిల్లా, తెనాలి, గంగానమ్మపేట, అంజనేయ నగర్, 9వ వార్డు, 1వ బ్లాక్, టౌన్ సర్వే నం. 23-1 క్రింద ఉన్న అన్ని సంబంధిత అనుభోగ హక్కులతో పూరి గుడిసె మరియు "పశ్చిమం వైపు రోడ్డు"తో పాటు డోర్ నం. 7-5-1 (పాత), 7-5-26 మరియు 7-5-27 (కొత్త)తో 1264.60 చ.గ.ల విస్తీర్ణంలో నిర్మించబడిన భవనం మరియు 0.31 సెంట్లు లేదా 1500 చ.గ.ల విస్తీర్ణం గల భూమి యావత్తు. సరిహద్దులు : డాక్యుమెంట్ నం. 1911/1975 తేది : 11.07.1975 ప్రకారం : తూర్పు : శ్రీ జాస్తి తాతయ్యకు చెందిన ఇంటి స్థలం (88'.0"), పశ్చిమం : మున్సిపల్ రోడ్డు (88'.0"), ఉత్తరం : శ్రీ రంగినేని కామేశ్వరమ్మకు చెందిన స్థలం (135'.0"), దక్షిణం : శ్రీ జెట్టి సీతారామయ్యకు చెందిన స్థలం (136'.0"). (గమనికను చూడండి).

రిజర్వు ధర: రూ. 6,00,00,000/-, బయానా: రూ. 60,00,000/-, వేలం తేది: 17.03.2023
వేలం సమయం: ఉ. 11.00 గం.నుండి సా.4.00 గం.వరకు. బిడ్ ఇంక్రిమెంట్ : రూ. 1,00,000/-

ఆస్తి నం. 4 : గున్నంపల్లి గ్రామం, ద్వారకా తిరుమల మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, ఆం.ప్ర. వద్ద గల భూమి. స్థిరాస్తి యజమాని : ఎస్ఆర్ఓ వద్ద నమోదై ఉండి మెసర్స్ శ్రీమతి పాలేటి పద్మజ భర్త శ్రీ పాలేటి నాగేశ్వరరావు. పశ్చిమ గోదావరి జిల్లా, భీమడోలు సబ్ రిజిస్ట్రార్ వద్ద నమోదు ఉండి, ఆం.ప్ర., పశ్చిమ గోదావరి జిల్లా, ద్వారకాతిరుమల మండలం, గున్నంపల్లి గ్రామం మరియు గ్రామ పంచాయతీ వద్ద గల ఆర్.ఎస్.నం. 239/4ఎ లోని ఎ. 5.34 సెంట్లలోని ఎ. 1.92 సెంట్ల దక్షిణం వైపు, ఎ. 0.50 సెంట్లు (0.202 హెక్టార్లు) విస్తీర్ణం గల భూమి యావత్తు. సరిహద్దులు : డాక్యుమెంట్ నం. 69/2012, తేది : 04.01.2012 ప్రకారం : తూర్పు : శ్రీ గారపాటి సూర్యారావు మరియు ఇతరుల భూమి ఆర్.ఎస్.నం. 239/6ఎ, దక్షిణం : మెసర్స్ సంజయ్ క్రాఫ్ట్ పేపర్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క భూమి ఆర్.ఎస్.నం. 239/4బి, పశ్చిమం : గారపాటి చంద్రారావు భూమి, ఉత్తరం : మెసర్స్ సంజయ్ క్రాఫ్ట్ పేపర్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క భూమి ఆర్.ఎస్. నం. 239/4ఎ.

రిజర్వు ధర: రూ. 51,00,000/-, బయానా: రూ. 5,10,000/-, వేలం తేది: 17.03.2023
వేలం సమయం: ఉ. 11.00 గం.నుండి సా.4.00 గం.వరకు. బిడ్ ఇంక్రిమెంట్ : రూ. 50,000/-

బయానా చెల్లింపు మరియు బిడ్ దరఖాస్తు దాఖలు చేయుటకు చివరి తేది : కాగోరు బిడ్డర్లు ఇ-వేలం ప్రక్రియలో పాల్గొనుట కోసం ఇండియన్ బ్యాంక్స్ ఆక్షన్ ప్రాపర్టీస్ ఇన్ఫర్మేషన్ (IBAPI) పోర్టల్ (https://www.mstcecommerce.com/auctionhome/ibapi/index.jsp) వద్ద తమంతట తాము నమోదు కావలెను. బిడ్డర్ల రిజిస్ట్రేషన్‌కు కనీసం 3 పని రోజులు తీసుకుంటుంది కాబట్టి బిడ్డర్లు వేలం తేదీకి తగినంత ముందుగా నమోదు చేసుకోవలెను. కాగోరు బిడ్డరు తమ బ్యాంకు అకౌంట్ ద్వారా IBAPI పోర్టల్‌లోని IBAPI వ్యాలెట్‌కు బయానా డిపాజిట్‌ను దాఖలు చేయవలెను.

తనిఖీ మరియు అమ్మకం యొక్క ఏవేని స్పష్టీకరణల కోసం కాగోరు బిడ్డర్లు బ్యాంక్ ఆమోదిత రిజొల్యూషన్ ఏజెంట్ శ్రీ వి.ఎస్.వి. సత్యనారాయణ, మెసర్స్ రఘు అసోసియేట్స్, హైదరాబాద్, ఫోన్ : 8885552284, మొబైల్ : 9440836500 వారిని సంప్రదించవచ్చును మరియు అధీకృత అధికారి, శ్రీ సి. రవిశంకర్, అసిస్టెంట్ జనరల్ మేనేజర్, SAMB, సికింద్రాబాద్, మొబైల్ నం. 8008222340 వారిని కూడా సంప్రదించవచ్చును.

గమనిక : అపరిష్కృతంగా ఉన్న కేసుల స్థితి :
- S.A. No. 179 of 2021, పి. నాగేశ్వరరావు వర్సెస్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, డిఆర్‌టి-2, హైదరాబాద్ వద్ద అపరిష్కృతంగా ఉంది.
- ఆస్తి నం. 3లో (అంజనేయ నగర్, గంగానమ్మపేట్, తెనాలి) ఎస్ఆర్‌బి ఎడ్యుకేషనల్ సొసైటీ మరియు SBI SAMB సికింద్రాబాద్ వారి మధ్య SA No 250/2021, DRT, విశాఖపట్నం వారు వేలం అమ్మకానికి అనుమతినిచ్చారు. భౌతిక స్వాధీనత లీజు కాల వ్యవధి పూర్తి అయిన తరువాత 11.10.2023 తేదీన ఇవ్వబడుతుంది. షెడ్యూలు ఆస్తి యొక్క స్వాధీనత నిర్మాణాత్మక డెలివరీ రూపంలో ఉంటుంది.

అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కోసం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సెక్యూర్డ్ క్రెడిటార్ వెబ్‌సైట్ (a) www.sbi.co.in, (b) https://www.mstcecommerce.com/auctionhome/ibapi/index.jsp, (c) https://ibapi.in లో ఏర్పాటు చేసిన లింక్‌ను రిఫర్ చేయండి.

తేది : 21.02.2023, ప్రదేశం : హైదరాబాద్ — అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

సాక్షి క్లాసిఫైడ్స్

EDUCATION
■ కంప్యూటర్ స్పోకెన్ ఇంగ్లీషు, మాథ్స్ ఫ్యాకల్టీ కావలెను. జీతం: 25k. Softech Computers, 2/2, బ్రాడీపేట, 96761 23463
■ 10th, ఇంటర్(ఒకేసం॥లో), డిగ్రీ(1-3సం॥లో) BA, BCom, BSc, MA, MCom, MBA, MSc (All Groups) పాస్ గ్యారంటీ శిక్షణ, సంప్ర॥ శ్రీవెంకటేశ్వర ఇనిస్టిట్యూట్, 2/11 బ్రాడీపేట, Gnt ✆ 8008145999

REAL ESTATE
■ గుంటూరు,గోరంట్ల,మధురానగర్-1,అంజలి, కల్పతరువు, టీచర్స్ కాలనీ, శ్రీనగర్, భవానీనగర్, లాం, చంపతి, రాజీవ్‌టౌన్ షిప్, GPR, అగతవరప్పాడు, (ఆనసైతన్య ప్లాట్స్ మాత్రమే) 98494 73838

సాక్షి క్లాసిఫైడ్స్ గుంటూరు ప్యాక్ రూ. 475/- మాత్రమే (4 లైన్లు) ప్రతి అదనపు లైను రూ.100 మాత్రమే ప్రతి 3 ప్రకటనలకు 2 ప్రకటనలు ఉచితం

PLOT FOR SALE
■ గుంటూరుసిటీ పట్టుగుంట నుండి 2 KM నేషనల్ హైవేకి 1KM లాల్‌పురం, Govt. ప్రపోజ్డ్ 80 Feetరోడ్ వద్ద బంగారం రియల్ ఎస్టేట్ వారి ల్యాండ్ కన్వర్షన్ చేసిన 125, 150, 175 చగ॥ల ప్లాట్ అమ్మకమునకు కలవు. కార్నర్‌ప్లాట్ 7499, తూర్పు పడమర 6999 బ్యాంక్ లోన్ సదుపాయం కలదు సంప్ర॥ ✆ 9848660872, 8886355955

TO-LET COMMERCIAL
■ చిలకలూరిపేట, పురుషోత్తపట్నం (కోటప్ప కొండ రోడ్డు) సెంట్ సెవియర్ స్కూల్ దగ్గర (26x70) ఇండిపెండెంట్ ఫ్లాట్ బ్యాంకులకు, షాపింగ్ కాంప్లెక్స్‌లకు అద్దెకు. ✆ 8801088846.

SERVICES
■ గద్దె ఈవెంట్స్ : గుంటూరు, తెనాలి, బాపట్ల ప్రజలకు శుభవార్త, మీ ఇంట్లో జరిగే అన్ని శుభకార్యాలకు, ఫోటోలు, వీడియో తీయబడును. ఆల్బమ్స్ లామినేషన్ చేయబడును.G.Thoms ✆ 9052557324

ఈ పత్రికలో ప్రకటనల కొరకు సంప్రదించండి గుంటూరు 97034 67843 97030 13015 92904 02000

BUSINESS OFFER
■ ప్రముఖ కంపెనీలో పని చేయుటకు మంచి కమ్యూనికేషన్ స్కిల్స్ కలిగిన వారు Agents గా కావలెను. ఫోన్ : 9034974058

GOLD FINANCE
■ బంగారం బ్యాంకులలో, ఇతర సంస్థలలో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం అధిక ధరకు కొనబడును. స్పాట్ క్యాష్, సంప్ర॥ 96590 57777
■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) (100% జెన్యూన్) ✆ 91699 22299
■ బంగారం బ్యాంకులలో కొనబడును. మరియు మనప్పురం ఏ ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం మా డబ్బుతో ఈ రోజు రేట్ ప్రకారం కొనబడును. స్పాట్ క్యాష్. ✆ 88024 89999
■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) 100% జెన్యూన్. ✆ 76508 91999
■ సంప్ర. సెల్: 79977 89771, బంగారం బ్యాంకులలో ఇతర సంస్థలలో ఉన్నవి ఈ రోజు ఆన్‌లైన్ ధరకు కొనబడును. స్పాట్ క్యాష్. (100% జెన్యూన్)

HEALTH CARE
ఆయుర్వేదం
■ బొల్లి, తెల్లమచ్చలు, సోరియాసిస్‌లకు ఎటువంటి పత్యం లేని చికిత్స కలదు. మందులు ఉచితముగా ఇవ్వబడును. సంప్ర: 9603055647, 7995392747

WANTED
■ మంగళదాస్‌నగర్‌లోని మొబైల్ ఎక్స్ సర్వీస్ నందు పనిచేయుటకు అనుభవం గల M/F స్టాఫ్ కావలెను. సంప్ర॥ ✆ 9866011863
■ Teja Media నందు పనిచేయుటకు good looking కలిగిన టెలికాలర్స్, కంప్యూటర్ ఆపరేటర్స్ స్త్రీ అభ్యర్థులు కావలెను ✆ 8143605249 email:tejamedia.hr@gmail.com
■ GNT సిటీ తొట్లవారిపాలెం వేదం ఓల్డేజ్ హోమ్ నందు వృద్ధులకు సేవచేయుటకు (భార్యభర్తలు వర్కర్స్), వంటచేయుటకు వంటవారు కావలెను. భోజనవసతికలదు ✆ 7780791297, 6302483842
■ గుంటూరు ఏలూరు బజారులోని హోల్ సేల్ ఫ్యాన్సీ షాపు నందు పనిచేయుటకు సేల్స్ గరల్స్ P/F కావలెను ✆ 9849139397
■ గుంటూరు మెయిన్‌రోడ్ లక్ష్మీపురం నందు తెలుగు మీడియం స్టూడెంట్స్ మరియు ఎంప్లాయిస్‌కి స్పోకెన్ ఇంగ్లీష్ నేర్పించుటకు అనుభవజ్ఞులైన ట్యూషన్ టీచర్ కావలెను ✆ 8977255066, 9642256446

■ గుంటూరులోని జనరిక్ మెడికల్ షాపు బ్రాంచీలలో పనిచేయుటకు M/F స్టాఫ్ కావలెను. సంప్ర॥ ✆ 8978476763
■ ప్రముఖ మొబైల్ సంస్థ నందు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, సేల్స్‌ఎగ్జిక్యూటివ్స్ & టెలికాలర్స్, గుంటూరు, తెనాలి, నరసరావుపేట, వినుకొండ, పిడుగురాళ్ళ & సత్తెనపల్లి ఏరియాలలో చేయుటకు అర్జెంటుగా కావలెను ✆ 7386666633
■ వాచ్‌మెన్ కావలెను. గుంటూరులోని కమర్షియల్ కాంప్లెక్స్ నందు పనిచేయుటకు 40 సం॥లు భార్యాభర్తలు కావలెను. (ఒ.సి.లకు ప్రాధాన్యత) గృహవసతి కలదు. సంప్రదించగలరు. ✆ 9849983681
■ ఫిమేల్ హాస్టల్ ఇంఛార్జీలు కావలెను. ఇంటర్ చదివి ఉండవలెను. జీతము: 10,000/- వరకు ఇవ్వబడును. భోజనం మరియు వసతి ఇవ్వబడును. మాస్టర్‌మైండ్స్, 3/11 బ్రాడీపేట, గుంటూరు. 9100024059
■ కళ్యాణమిత్ర మ్యాట్రిమోని ఆఫీసు నందు పనిచేయుటకు లేడి రిసెప్షనిస్ట్ & అనుభవం గల మేనేజర్ (Male) కావలెను. అరండల్ పేట, గుంటూరు. 7731951999
■ గుంటూరులోని మా కంపెనీ నందు పనిచేయుటకు లేడీ టెలికాలర్స్ కావలెను. Qul : 10th. జీతం:8000-10000 వరకు. సంప్ర॥ ✆ 9985308497

■ ప్రముఖ సంస్థ నందు మీ ఇంటి దగ్గర ఉంటూ పార్ట్‌టైం/ఫుల్‌టైం పోస్టల్ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలెను. నెలకు 10-15వేల వరకు సంపాదన. ఫ్రీ బుక్‌లెట్ కొరకు 9059509586
■ ప్రముఖ సంస్థ నందు పనిచేయుటకు DTP ఆపరేటర్స్, టెలికాలర్స్, మార్కెటింగ్ ఆఫీసర్స్, డైనమిక్ మరియు స్మార్ట్ లేడీస్ కావలెను ✆ 8639578021
■ Gnt కాకానిరోడ్‌లో+బ్రాడీపేటలో వర్క్ చేయుటకు లేడీటెలికాలర్స్ + కన్సల్టేషన్ + ప్యాకింగ్‌కు 70No's కావలెను. నోటార్గెట్స్, T.9AM-6PM, జీ: 8000-15000 ✆ 9985137349, 9154170998
■ Healtheek కంపెనీ వారు ఫార్మా, న్యూట్రీ ఆగ్రీ, హోమ్‌కేర్ ప్రొడక్ట్స్ ఏరియావైజ్ స్టాకిస్టు కావలెను. మరియు ఏరియా మేనేజర్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను ✆ 9963585301
■ Wanted 4 enrolled agents with good experience salary up to 30K P/M and 10 freshers Telecallers, Salary:15K-P/M for us taxation good communication skills in English ✆ 9441127379
■ Wanted certified enrolled agents for us staffing company at Madhapur in night shifts. Salary best in market ✆ 9441127379
■ ప్రముఖ రియల్‌ఎస్టేట్ కంపెనీ నందు చిలకలూరిపేటలో పనిచేయుటకు M/F కావలెను. అర్హత: 7th-డిగ్రీ, P/F, వయసు:18-35సం॥, జీతం: 12000-25000. ✆ 9959987053, 8555013927

■ గుంటూరు లక్ష్మీపురంలోని మా అపార్ట్‌మెంట్ కాంప్లెక్స్‌లో పనిచేయుటకు చెడు అలవాట్లు లేని 10th చదివిన వాచ్‌మెన్ కావలెను. రూమ్‌ఫ్రీ.జీ:7000-10000 ✆ 8919422369
■ బుల్స్ బ్యాడ్మింటన్ ఏరినా నందు పని చేయుటకు ఇంటర్ చదివిన వర్కర్ (జెంట్స్) కావలెను. ఉదయం 5గం॥ నుండి మధ్యాహ్నం 1గం॥ వరకు. జీతం:10,000. 7075551737
■ ప్రముఖ సెక్యూరిటీ సంస్థ నందు ఒంగోలు, సత్తెనపల్లి, మంగళగిరిలలో పని చేయుటకు సెక్యూరిటీ గార్డులు కావలెను. సంప్ర: 9866618811, 9866618877
■ ప్రముఖ సెక్యూరిటీ సంస్థ నందు గుంటూరు చిలకలూరిపేట పరిసర ప్రాంతాలలో పని చేయుటకు సెక్యూరిటీ గార్డులు, హౌస్ కీపింగ్ కావలెను. సంప్ర: 97040 70438
■ WANTED FEMALE TELECALLERS. Contact: Koritapadu 3rd Line, Beside Apollo Pharmacy, Guntur. Cell : 96528 01408, 93909 86791.

■ మాచర్లలోని శ్రీ శారదానికేతన్ పబ్లిక్ స్కూల్ నందు పనిచేయుటకు అనుభవం కలిగిన అడ్మిన్ ఆఫీసర్, వంటవారు (1+1) కావలెను ✆ 91004 63624
■ ఇంటి దగ్గర ఉండి మా కంపెనీ బల్బులు ఫిట్‌చేసి ఇవ్వడం ద్వారా నెలకి 15 వేలు ఆపైన వరకు జీతం. మరిన్ని వివరాలకు సంప్ర : 90631 32743, 73311 20042
■ ప్రముఖ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ లో కార్గో లోడర్స్, హౌస్ కీపింగ్ సూపర్‌వైజర్స్, సెక్యూరిటీ గార్డ్స్, సెక్యూరిటీ సూపర్‌వైజర్స్ కావలెను, జీతం: 22000/- ఆపైన, వ: 18-35, రూమ్+ భోజనం ఫ్రీ. ఫోన్ : 8886186894.
■ లేపాక్షి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఉచిత వసతి+ భోజనం. జీతం 20K ఏజెంట్ కమీషన్ 5K. ఫోన్ : 9640300074

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.